


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

భోగాపురం విమానాశ్రయ గ్రామం మరడపాలెంలో ప్రభుత్వ హామీలు, ప్యాకేజి అంశాలను అమలు చేయకుండానే ఇళ్ల కూల్చివేతను ఖండిస్తున్నాను. నిర్వాసితులకు ముందుగా న్యాయం చేయాలి.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# యువగళం మరో మైలురాయి




**ప్రతి అడుగూ రాష్ట్రం కోసమేనని లోకేష్ ప్రకటన**

**కిలోమీటర్లు పూర్తి**



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తలపెట్టిన యువగళం పాదయాత్ర శనివారం మరో మైలు రాయి చేరుకుంది. గంగాధర నెల్లూరు నియోజకవర్గం కార్వేటినగరం మండలం కత్తెరపల్లి గ్రామంలో 200 కిలోమీటర్ల మైలు రాయి చేరుకుంది. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో తాను వేసే ప్రతి అడుగూ రాష్ట్రం కోసమేనని స్పష్టం చేశారు. తన పాదయాత్ర రెండు వందల రోజులు పూర్తి చేసిన సందర్భంగా గంగాధర నెల్లూరులో యువగళం గుర్తుగా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన మొదటి వంద రోజుల్లోనే కళాశాల ఏర్పాటుకు సంబంధించిన అన్ని అనుమతులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. వందరోజులు పూర్తయిన సందర్భంగా డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ విధంగా ప్రతి మైలు రాయికీ ఒక ప్రజోపయోగపథకాన్ని ప్రకటించే కొత్త ఆనవాయితీ కి లోకేష్ తెరదీశారు. లోకేష్ ప్రకటన పట్ల రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల నుంచి మంచి స్పందన వ్యక్తమవుతోంది.

## లోకేష్‌కు ప్రాణహాని తలపెట్టే కుట్ర

**- గవర్నర్‌కు టీడీపీ నేతల ఫిర్యాదు**




టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు పోలీసులు కావాలనే అడ్డంకులు సృష్టిస్తున్నారని ఈ మేరకు గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. యాత్రను అడ్డుకోవడమే పోలీసులు పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. పాదయాత్రకు పోలీసులు అడ్డంకులు సృష్టిస్తున్నారని టీడీపీ నేతలు ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రచార రథాలు సీజ్ చేయడమే కాకుండా మైకులు కూడా లాక్కుంటున్నారని గవర్నర్‌కి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అంతేకాదు లోకేష్‌కు ప్రాణహాని తలపెట్టే కుట్ర జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏ పాదయాత్రకు

2లో

# చంద్రన్నా! మీవెంటే మేమంతా


- **పట్టభద్రులు, ఉపాధ్యాయుల సంకేతాలు**
- **టిడిపి పట్ల యువ ఓటర్లలో పెరుగుతున్న ఆదరణ**
- **వైసీపీ అభ్యర్థుల ఓటమికి ఉపాధ్యాయ ఓటర్ల ఎదురుచూపు**
- **పట్టభద్ర నియోజకవర్గాల్లోనూ అదే పరిస్థితి**



రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో విజయం సాధించేందుకు అధికార పార్టీ నానా తంటాలు పడుతోంది. స్థానిక సంస్థల ఎన్నికలలో అధికార బరితెగింపుతో ఏకగ్రీవంగా పలు స్థానాలను వైసీపీ తన ఖాతాలో వేసుకుంది. దీంతో ఆ కోటాలో జరిగే ఎమ్మెల్సీ స్థానాలు సైతం అదే పంథాలో సాగుతాయి. ఎన్నికలు జరిగే పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాల స్థానాలు గెలుచుకోవడం వైసీపీకి కత్తిమీద సామే. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయ వర్గాల నుంచి మద్దతు సంపాదించటం వైసీపీకి ప్రస్తుత పరిస్థితుల్లో కష్టసాధ్యమే. ఇప్పటికే వివిధ కారణాల వల్ల యువత అధికార పార్టీ పట్ల తీవ్ర వ్యతిరేకతతో వున్నారు. జాబ్ కాలెండర్ లేకపోవటం, నూతన పెట్టుబడులు రాకపోవటంతో పారిశ్రామికాభివృద్ధి మృగ్యం కావటం, వున్న పరిశ్రమలు తరలిపోవటం, డీఎస్సీ నిర్వహించక పోవటం, తదితర కారణాల వల్ల నిరుద్యోగం ప్రబలి యువత భవిష్యత్ అగమ్యగోచరంగా తయారయింది. ఈ నేపథ్యంలో నేటి యువతలో చంద్రబాబు నాయుడు మాత్రమే తమ భవిష్యత్ ను తీర్చిదిద్దగలరన్న ఆశాభావం వ్యక్తమవుతోంది. ఆ కారణంగా చేతనే చంద్రబాబు సభలకు ప్రధానంగా నిరుద్యోగ యువత, నూతనంగా ఓటుహక్కు పొందిన వారు అధికంగా వస్తున్నారు. అదే సమయంలో యువగళం పేరుతో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర యువత లో ఆలోచన రేకెత్తిస్తోంది. రానున్న పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాలలో స్పష్టంగా ఆ ప్రభావం కన్పిస్తోంది.

మూడు పట్టభద్రులు, రెండు ఉపాధ్యాయ నియోజకవర్గాలకు

2లో






## వడివడిగా అడుగులతో యువగళం

**లోకేష్ పరుగులాంటి నడకతో యువతలో నూతనోత్తేజం**

**అడుగడుగునా నిర్బంధంతో మరింత కసిగా**

**రోజురోజుకూ పెరుగుతున్న ఆదరణ**

యువగళం దూకుడు ఉధృతమైంది. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నడక, ప్రసంగాలు, వ్యవహార శైలి అన్నీ యువతలో ఉత్సాహాన్ని పెంపొందిస్తున్నాయి. పాదయాత్ర సందర్భంగా పోలీసులు సృష్టిస్తున్న అవరోధాలు, కల్పిస్తున్న ఆటంకాలు యువత లో మరింత కసిని, పట్టుదలను పెంచుతున్నాయి. మరింత ఉత్తేజంతో వారంతా లోకేష్ వెంట అడుగులు కలుపుతున్నారు. వైసీపీ సర్కారు చర్యలతో పోలీసుల వల్ల అడుగడుగునా ఇబ్బందులు పడుతూ,

2లో

చైతన్యరథం

# యువగళం-జనవాణి 16వ రోజు

YUVA GALAM

11-02-2023

**కొత్తూరు, కార్వేటినగరం మండలం, జిడి నెల్లూరు నియోజకవర్గం (చిత్తూరుజిల్లా).**

**సైకోపాలనపై సమరభేరి మోగించేందుకు యువగళం...కలసిపోరాదాం రండి!**

జగన్మోహన్ రెడ్డి అరాచకపాలనపై ప్రజాచైతన్యమే లక్ష్యంగా నేను చేపట్టిన యువగళం పాదయాత్రలో ఈరోజు కత్తెరపల్లి జంక్షన్ వద్ద 200 కిలోమీటర్ల మైలురాయిని చేరుకున్నాను. ప్రజాస్వామ్యబద్ధంగా గాంధేయమార్గంలో నేను కుప్పంలో పాదయాత్ర ప్రారంభం నుంచి ఇప్పటివరకు నన్ను అడ్డుకునేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పోలీసులను అడ్డుపెట్టుకొని చేయని ప్రయత్నమంటూ లేదు. ఈరోజు కూడా పుల్లూరు క్రాస్ రోడ్డు వద్ద నా మైకును పోలీసులు లాక్కున్నారు. సైకోరెడ్డికి నేను చెప్పేది ఒక్కటే. గత 44నెలల్లో నీ అస్తవ్యస్థ పాలనలో నిద్రలేని రాత్రులు గడుపుతున్న 5కోట్ల రాష్ట్రప్రజానీకం గొంతుకే నా యువగళం. పోలీసులను అడ్డుపెట్టుకొని అడుగడుగునా అవాంతరాలు సృష్టించినా, ప్రతిరోజూ నీ పిచ్చికుక్కల్ని నాపై ఉసిగొల్పినా నా సంకల్పాన్ని ఇంచు కూడా దెబ్బతీయలేవు. యువగళం పాదయాత్రలో నేను వేసే ప్రతి అడుగు రాష్ట్రం కోసమే. ప్రతి మజిలీ ప్రజల ప్రయోజనానికే అంకితం చేస్తున్నాను.ఈరోజు పాదయాత్రకు బయలుదేరేముందు ఎస్ఆర్ పురంలో యాదవులతో సమావేశమయ్యాను. నవీన్ యాదవ్ అనే తమ్ముడు మాట్లాడుతూ మా నియోజకవర్గంలో బీసీ యువత నిరుద్యోగులుగా మిగిలిపోయారు. జగన్ గతంలో మాకు ఉద్యోగాలిస్తానని వలంటీర్ ఉద్యోగాలిచ్చాడు. మీరు అధికారంలోకి వచ్చాక మాకు ఉద్యోగాలివ్వాలని కోరాడు. గాయత్రియాదవ్ మాట్లాడుతూ గతంలో కార్పొరేషన్ లో నిధులు రూ.300కోట్లు కేటాయించారు. ఈ ప్రభుత్వం ఏమీ ఖర్చు చేయలేదు. విదేశీవిద్యలో మా పిల్లలకు అవకాశం ఇవ్వడం లేదు. బీసీలకు లోన్లు ఇవ్వడం లేదు. మహిళలకు బయటకు వెళితే రక్షణ లేకుండా పోయిందని చెప్పింది. సతీష్ యాదవ్ మాట్లాడుతూ... 2021నవంబర్ లో మా చెక్ డ్యాం కొట్టుకుపోయింది. ఏ నాయకుడూ వచ్చి చూడలేదు, పట్టించుకోలేదు. నవంబర్ 25న మంత్రిని అడిగితే మీరంతా తాగి ఉన్నారు. అందర్నీ జైల్లో వేస్తామని మంత్రి బెదిరించాడని ఆవేదన వ్యక్తంచేశాడు. చెంగల్రావ్ యాదవ్ మాట్లాడుతూ మాకు పశువుల మేత భూములను వైసిపి వాళ్లు ఆక్రమించారు. మీరే కాపాడాలని వేడుకున్నాడు. యాదవ సోదరులారా... దోపిడీ పాలనపై సమరశంఖం పూరించేందుకు నేను యువగళం చేపట్టాను... అవినీతి రక్కసి జగనాసురుడిని కూకటివేళ్లతో పెకలించి పారేద్దాం నాతో గొంతుకలపండి.పాదయాత్ర దారిలో రామకృష్ణాపురానికి చెందిన భాస్కర్ అనే రైతన్న నన్ను కలిశాడు. ఒక్క నెలకు రూ.6325ల కరెంట్ బిల్లు వచ్చిందని, మా ఇంట్లో ఒక ఫ్యాన్, టీవీ, ఫ్రిజ్, రెండు లైట్లు ఉన్నాయని చెప్పాడు. వీటికి గతంలో రూ.450 నుండి రూ.550 వరకు వచ్చేది. ఈనెల రూ.6325లు వచ్చింది. బిల్లు కట్టకపోతే కనెక్షన్ తీసేస్తామని అన్నారు. నాకు రెండు కిడ్నీలు బాగాలేవు. మాలాంటి పేదలపై ఇంతటి భారాలు మోపితే ఎలా అంటూ ఆవేదన చెందాడు. కృష్ణాపురంలో వరినాట్లు వేస్తున్న మహిళా వ్యవసాయ కూలీలను కలిశాను. పివి పురానికి చెందిన సుబ్బలక్ష్మి తమ గోడు వెళ్లబోసుకుంటూ... ఆరేళ్ల క్రితం నా భర్త చనిపోయాడు. నాకు వితంతు పెన్షన్ వచ్చేది. నా కొడుకు హొంగార్డుగా పని చేస్తున్నాడని ఇటీవల పెన్షన్ తీసేశారు. నాకు ముగ్గురు పిల్లలు. ఇంకా ఇద్దరికి పెళ్లిళ్లు చేయాలి. నా కొడుకు తెచ్చే చాలీచాలని జీతం మీద కుటుంబం మొత్తం బతకుతోంది. మా పేరు మీద సెంటు భూమి కూడా లేదు, బతుకుబండి లాగేది ఎలాగంటూ కన్నీళ్ల పర్యంతమైంధి. కత్తెరపల్లికి చెందిన మోహన అనే అక్క మాట్లాడుతూ...పంట నష్టాలు విపరీతంగా రావడంతో నా భర్త సోమేశ్వరరెడ్డి గతేదాడి అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబ పోషణ కోసం చిన్న టిఫిన్ కొట్టు పెట్టుకున్నా. నాకు ఇద్దరు పిల్లలు. పెద్దబ్బాయి ఎమ్.సీ.ఏ, చిన్నబ్బాయి డిప్లొమా చదివారు. ఇద్దరికీ ఉద్యోగాలు లేక నాతోపాటే టిఫిన్ కొట్లో పని చేస్తున్నారని ఆవేదన చెందింది. జగన్ రెడ్డీ... నువ్వు మనిషివే అయితే, నీకు మానవత్వమే ఉంటే ఈ అక్కచెల్లెళ్ల కష్టాలు ఒకసారి చూడు. నీ చేతగాని పాలనకు ఇంకా ఎంతమంది పేదింటి బిడ్డలు బలికావాలి జగన్ రెడ్డీ?

Yours
Nara Lokesh

## యువగళం పాదయాత్ర షెడ్యూల్

17వ రోజు (12-02-2023)
ఆదివారం షెడ్యూల్ వివరాలు:

ఇప్పటి వరకు నడిచిన దూరం 201.2 కి.మీ

**గంగాధర నెల్లూరు నియోజకవర్గం, చిత్తూరు జిల్లా**

11.30 గంటలకు కొత్తూరు విడిది కేంద్రం నుండి పాదయాత్ర ప్రారంభం.

మధ్యాహ్నం 12.30 గంటలకు ఈడిగపల్లెలో గౌడ సామాజిక వర్గీయులతో ముఖాముఖి

మధ్యాహ్నం 01.55 గంటలకు **కొత్తిరివేడు వద్ద స్థానికులతో మాటామంతి**

మధ్యాహ్నం 03.15 గంటలకు **భోజన విరామం**

సాయంత్రం 04.20 గంటలకు **గొల్లకండ్రిక వద్ద స్థానికులతో మాటామంతి**

సాయంత్రం 05.40 గంటలకు **డీఎం. పురం గ్రామస్తులతో మాటామంతి**

రాత్రి 07.50 గంటలకు ద్వారకా నగర్ చేరుకోనున్న పాదయాత్ర

రాత్రి 09.05 గంటలకు శ్రీ వెంకటేశ్వర పెరుమాల్ ఇంజనీరింగ్ కాలేజీ ఎదురు విడిది కేంద్రంలో బస

# చంద్రన్నా! మీవెంటే మేమంతా

(మొదటిపేజీ తరువాయి)

మార్చి 13వ తేదీన ఎన్నికలు జరుగనున్నాయి. అందుకు సంబంధించి మూడు పట్టభద్రుల నియోజకవర్గాలకు అభ్యర్థులను నిలిపింది. ఉత్తరాంధ్ర నుంచి డాక్టర్ వేపాడ చిరంజీవ రావు, రాయలసీమ తూర్పు నుంచి కంచర్ల శ్రీకాంత్, రాయలసీమ పశ్చిమ నుంచి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి లను టిడిపి అభ్యర్థులుగా ప్రకటించారు. ప్రస్తుత పరిస్థితులు పరిశీలిస్తే వీరి గెలుపు లాంఛనమే నన్న భావన వ్యక్తమవుతోంది. పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికలలో ఓటమి భయం వైసీపీ నేతలను ఇప్పటి నుంచే కలవర పెడుతోంది. ఇప్పటికే రాష్ట్రంలో వైసీపీ గ్రాఫ్ శరవేగంగా పడిపోతోంది. సంక్షేమ పథకాలలో డొల్లతనం బయట పడింది. మరోవైపు బూటకపు హామీలతో మోస పోయామని ప్రజానీకం గ్రహించింది. ఈ విషయాలన్నింటినీ వైసీపీ నాయకులు ముందుగానే గ్రహించారు. వారిలో కొందరు దీపం వుండగానే ఇల్లు చక్కబెట్టు కునే పనిలో వుంటే, మరికొందరు వేర్వేరు దారులు వెతుక్కుంటున్నారు. వైసీపీ అగ్రనేతల అండచూసుకొని మితిమీరిన అధికార దర్పం ప్రదర్శించిన నాయకుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. వారి రాజకీయ భవిష్యత్ కు ఫుల్ స్టాప్ పడినట్టే నని కోణంలో చాలామంది మానసికంగా సిద్ధమయ్యారు. ఈ పరిణామాలు అన్నీ వచ్చే నెలలో జరుగనున్న మండలి ఎన్నికల్లో ప్రస్ఫుటం కానున్నాయి. స్థానిక సంస్థలు, ఎమ్మెల్యేల కోటాలో జరిగే ఎన్నికల ఫలితాల తోనే అధికార పార్టీ సంతృప్తి పడాల్సిన పరిస్థితి నెలకొని వుంది.

# వడివడిగా అడుగులతో యువగళం

(మొదటిపేజీ తరువాయి)

ఆటంకాలను అధిగమిస్తూ వస్తున్న లోకేష్ నడకని కాసేపు గేరు మార్చి పరుగుని ఆరంభించారు. వెంట వస్తున్న టిడిపి నేతలు, అభిమానులు, భద్రతాసిబ్బంది, స్థానికులు అంతా లోకేష్ వెంట పరుగులు పెట్టారు. పిళ్ళారి కుప్పం సమీపంలో శనివారం ఉదయం పాదయాత్రలో లోకేష్ ఆరంభించిన రన్నింగ్ రేసులో అంతా హుషారుగా పాల్గొన్నారు. పోలీసులు నిర్బంధం, అడ్డగింతలు, అరెస్టులతో సాగుతున్న పాదయాత్రలో లోకేష్ ఎక్కడా తగ్గడంలేదు. పాదయాత్రలో పాల్గొంటున్న వారంతా ' తగ్గేదే లే ' అంటూ ముందుకు సాగుతున్నారు. ఎంత ఇబ్బంది పెడితే అంత కంటే పట్టుదలగా యువగళం వినిపిస్తామని అంతా ఒక్కటై నినదించారు. లోకేష్ పరుగు నింపిన ఉత్తేజంతో మరింత ఉత్సాహంగా పాదయాత్రలో పాల్గొంటున్నారు.

# అన్ని వర్గాల గళమే.. యువగళం

**- ఎమ్మెల్సీ దీపక్ రెడ్డి**

పాదయాత్ర, ప్రజాగళం, రైతుగళం, పేదగళం, కార్మికుల గళం, తెలుగు ప్రజల గళంగా సాగుతోంది. ప్రజల నుండి స్పందన వస్తోంది. వారం రోజుల ముందు నుండే అనుమతి అడుగుతున్నాం. కానీ ఇబ్బందులు పెడుతూ అనుమతులు ఇస్తున్నారు. మైక్ వ్యాన్, ప్రచార రథం, లైవ్ వ్యాన్, హ్యాండ్ మైక్, స్టూలు లాక్కున్నారు. వైసీపీ నీచానికి దిగజారింది. ఎన్ని ఇబ్బందులు పెట్టినా లోకేష్ గళాన్ని నొక్కలేరు. వైసీపీకి ఉరితాడే ఈ గళం. డీఐజీ రఘురామిరెడ్డి పనులన్నీ పక్కన పెట్టి పాదయాత్రకు అడ్డంకులు పెడుతున్నారు. జిల్లా ఎస్పీ 300 సినిమా వాళ్ల సిబ్బందికి చూపించారు. ఇక్కడేమన్నా యుద్ధం జరుగుతుందా.? మనందరం ఒక దేశ వాసులం. పోలీసుల్లోనూ విద్వేశం నింపుతున్నారు.

# వైసీపీని తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి

**- పంతగాని నరసింహప్రసాద్**

చేతకాని సీఎం, అభివృద్ధి ఏంటో తెలియని సీఎం చేసేదేమీ లేక, బలహీన వర్గాలను, మహిళలను, యువతను పలకరిస్తూ వారి బాధలు తెలుసుకుంటున్న లోకేష్‌కు వస్తున్న స్పందన చూసి పోలీసులను ఉసిగొల్పుతున్నారు. రోజూ ఏదో ఒక గలాట సృష్టిస్తున్నారని సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు పంతగాని నరసింహప్రసాద్ ఆరోపించారు. భద్రత ఏమైనా ఇస్తున్నారా.? వందలాది మంది పోలీసులకు ఏం పని.? ప్రజల్ని భయపెట్టి, మా కార్యకర్తలపై దాడి చేయడం న్యాయమా.? కుప్పంలో బందోబస్తు కల్పించడం విఫలమయ్యారు. ట్రాఫిక్ ఆంక్షలు పెడుతున్నారని, వాహనాలను అడ్డుకున్నారు. వాలంటీర్లను బెదిరించి, దాడులు చేస్తున్నారు. మా కార్యక్రమాలకు రాకుండా ప్రజల్ని అడ్డుకుంటున్నారు. జగన్ కు అంత ఉచ్చ పడుతున్నాయా.? బంగారుపాళ్యంలో బండిపైకి లోకేష్‌ను ఎక్కించలేదన్నారు.

### లోకేష్‌కు ప్రాణహాని తలపెట్టే కుట్ర

(మొదటిపేజీ తరువాయి)

లేని అడ్డంకులు లోకేష్ పాదయాత్రకే వర్తిస్తాయా? అని టీడీపీ నేతలు ప్రశ్నించారు. ప్రజల వద్దకు వెళ్లే హక్కు ప్రతిపక్ష నాయకులకు లేదా? డీఐజీ కొల్లి రఘురామి రెడ్డిపై చాలా అనుమానాలు న్నాయని, పాదయాత్రకు అడ్డంకులు సృష్టించడం దుర్మార్గమన్నారు. ఈ ఫిర్యాదుపై తప్పక న్యాయం చేస్తానని గవర్నర్ హామీ ఇచ్చారు.

రాష్ట్ర రాజధాని అమరావతిపై వైసిపి నేతలు నోటికి వచ్చినట్లు మాట్లాడటం బాధ కలిగింది. ఈ మూడు ముక్కలాటకు స్వస్తి పలికితే వారికి మంచిది.

– కింజారపు రామ్మోహన్‌నాయుడు, ఎంపి



# బాధితులకు కోటి రూపాయల నష్టపరిహారం అందించాలి : కిడారి శ్రావణ్ కుమార్



ఆయిల్ ఫ్యాక్టరీ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబానికి కోటి రూపాయల ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. అరకు నియోజకవర్గం పెదబయలు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కాకినాడ జిల్లా పెద్దాపురం పరిధిలో రాగంపేటలో సుబ్బన్న ఆయిల్ ఫ్యాక్టరీ ప్రమాదంలో ఐదు గురు మరణించిన వారి కుటుంబానికి రాష్ట్ర వైసిపి ప్రభుత్వం తక్షణమే కోటి రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని రాష్ట్రంలో ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక ఇతర ప్రాంతాలకు కూలి పనులకు వెళ్ళి ప్రాణాలు కోల్పోయిన పరిస్థితులు ఉన్నాయని కూలి పనులకు వెళ్లి అమాయక గిరిజనులు ప్రాణాలు కోల్పోయిన దుస్తితి నెలకొందని ప్రభుత్వం తక్షణమే స్పందించి కోటి రూపాయల నష్టపరిహారం ఇచ్చి ఆ కుటుంబాన్ని అడ్డుకోవాలని ప్రభుత్వాన్ని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల టీడీపీ సీనియర్ నాయకులు తైసభ త్రినాథ్,అరకు అసెంబ్లీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చిన్ని,అరకు పార్లమెంట్ రైతు సంఘం అధ్యక్షుడు కూడ భూషణం రావు,రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సాగర సుబ్బారావు,సల్లంగి రవి కుమార్,మండల తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్లు ఖాళీ చేయాలని బెదిరింపులు



జీవీఎంసీ మూడో వార్డ్ కొంకి వీధిలో స్థానిక సమస్యలపై భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ కోరాడ రాజబాబుకి గ్రామ ప్రజలు వినతి పత్రం అందజేశారు.ఈరోజు భీమిలి నియోజకవర్గం పరిధి జీవీఎంసీ మూడో వార్డు లో కొంకి వీధి లో 60 ఏళ్లుగా నివాసముంటున్న ఇళ్లను ఖాళీ చేయాలని ఆ స్థలం మేము కొనుక్కున్నామని తక్షణమే ఖాళీ చేయాలని కిరాయి రౌడీలతో భయభ్రాంతులకు గురి చేయడం వలన కొంకి వీధి గ్రామ ప్రజలు లిఖితపూర్వకంగా భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జికి వినతిపత్రం ఇస్తూ వారి సమస్యలను తెలియజేయడం జరిగింది. దానికి భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు స్పందిస్తూ అధికారులతో మాట్లాడతానని బాధితులకు భరోసా ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన పేద ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితోపాటు మూడో వార్డు తెలుగు యువత అధ్యక్షులు కనకల అప్పలనాయుడు, కనకల వెంకట్రావు, కనకల శివ తదితర నాయకులు, మహిళలు పాల్గొనడం జరిగింది.

# ఎవరికి ఫిర్యాదు చేయాలి ?

జీతాలు చెల్లింపులపై ఎమ్మెల్సీ రఘువర్మ



ప్రతి నెలా ఒకటో తేదీన ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాల్సిన ప్రభుత్వమే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎవరికి ఫిర్యాదు చేయాలని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ ప్రశ్నించారు. దీనిపై ఉద్యోగ సంఘాలు గవర్నర్ కు ఫిర్యాదు చేయడంలో తప్పు లేదని, ఇది రాజ్యాంగ బద్ధమైన హక్కు అని తెలిపారు. శుక్రవారం కురుపాం మండలంలో పలు పాఠశాలల ఆయన సందర్శించారు. అనంతరం విలేఖర్లతో మాట్లాడుతూ... 010 పద్దు ప్రకారం ప్రభుత్వం సక్రమంగా వేతనాలు చెల్లించకలేకపోవడం సరికాదన్నారు. విద్యాబోధనకు స్వేచ్ఛాయుత వాతావరణం తప్పనిసరి అని తెలిపారు. అయితే ప్రస్తుత పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి భయానక వాతావరణం సృష్టిస్తుండడం ఎంతవరకు సమంజస మని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల పనితీరు పరిశీలించడం తప్పు కాదని, అందుకోసం అమలు చేసే తీరే సరైంది కాదని విమర్శించారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# నిర్వాసితులకు అండగా టిడిపి



భోగాపురం మండలం మరడ పాలెంలో ఇళ్లను కూల్చడానికి వచ్చిన రెవెన్యూ అధికారులను స్థానికులు అడ్డుకున్నారు. తమకు రావాల్సిన బెనిఫిట్స్, నిర్వాసిత కాలనీల్లో సదుపాయాలు కల్పించిన తర్వాతే గ్రామాలను ఖాళీ చేస్తామన్నారు. అన్ని బెనిఫిట్స్ ఇచ్చేశాం ఇంకేం లేవంటూ గ్రామస్థులను రెవెన్యూ అధికారులు హెచ్చరించారు.
గ్రామస్థులుకు మద్దతుగా నెల్లిమర్ల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కర్రోతు బంగార్రాజు అండగా నిలిచారు. బంగార్రాజు మాట్లాడుతూ “నిర్వాసితులకు మౌలిక సదుపాయాలు కల్పించిన తర్వాత వీళ్లను ఖాళీ చేయించాలి తప్ప అర్ధాంతరంగా వీళ్ళని ఊరి నుండి వెళ్ళిపోమంటే వీళ్ళు అక్కడ ఎలా నివాసం ఉంటారని అధికారులను ప్రశ్నించారు”. గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకుని నిరసన కార్యక్రమం నిర్వహించి,అధికారులకు వారి సమస్యలను వివరించడం జరిగింది.

## మధుపాడ గ్రామంలో ‘ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి’

గంట్యాడ మండలం మధుపాడ గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో నియోజకవర్గం ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే డా.కే.ఏ.నాయుడు పాల్గొని ప్రజలతో ప్రస్తుత పాలన పై చర్చించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేశానని, గతంలోనే గ్రామానికి పంచాయితీ భవనం మంజూరు చేసినా, ఈ ప్రభుత్వం తీరు మూలంగా ఇప్పటికీ పునాది స్థాయిలోనే ఉందని అన్నారు. వైఎస్సార్సీపీ నాయకులు డబ్బులు వచ్చే పని మాత్రమే చేస్తారని, అందుకే త్రాగునీరు సరఫరా కి కావాల్సిన ట్యాంకులు నిర్మించడం మానేసి ఇంటింటికీ కుళాయి పాయింట్లు ఇస్తున్నారని ఎద్దేవా చేశారు.



ఆత్మకూరు పట్టణం మోమిన్ నగర్ లో 10వ రోజు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి, ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించిన శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి.



గుంటుపల్లి గ్రామ పంచాయతీలో పార్టీ నియోజకవర్గ ఇంచార్జి డా ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి ఆదేశాల మేరకు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేమూరి రామయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు మండే వెంకట కొండారెడ్డి, మండల నాయకులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/



వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి తగిని బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధం. హిట్లర్ పరిపాలన సాగిస్తున్న జగన్, తన ఫోటోతో కూడిన స్టిక్కర్లను ఇంటికి అంటించాలన్న ప్రభుత్వ నిర్ణయం తీసుకోవడం విడ్డూరం.

– బడేటి చంటి, ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇంచార్జి

## హిట్లర్ పాలన సాగిస్తున్న జగన్



తన మాటల గారడీ రాజకీయంతో అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికీ తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బడేటి చంటి పేర్కొన్నారు. హిట్లర్ పరిపాలన సాగిస్తున్న జగన్ ఫోటోతో కూడిన స్టిక్కర్లను ఇంటికి అంటించాలన్న ప్రభుత్వ నిర్ణయం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. టిడిపి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఏలూరు 9వ డివిజన్ గౌరీ దేవి అమ్మవారి గుడి వద్ద నుండి శుక్రవారం పాదయాత్ర ఆయన నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జగన్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వారికి వివరించారు. అనంతరం బడేటి మాట్లాడుతూ పదో తారీకు వచ్చిన ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న చాలామందికి జీతాలు అందని పరిస్థితి నెలకొని ఉంద ని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులకు జీతాలు చెల్లించకపోవడం వలన వారు ద్విచక్రవాహన దారులను, దుకాణాల వారిని ఇబ్బందుల పాలు చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. భారీ ఫైన్లు వేస్తూ వాహన దారులను, పతేబద శివాలయం ఏరియాలో షాపు ఓనర్ లపై పెట్టి కేసులు పెట్టి బెంబేలెత్తిస్తున్నారని మండిపడ్డారు.

## రాష్ట్ర అభివృద్ధి కుంటుపడింది : అయితాబత్తుల



అమలాపురం రూరల్ మండలం ఎ. వేమవరప్పాడు గ్రామంలో కమిటీ అధ్యక్షులు కొంబత్తుల ప్రసాద్ అధ్యక్షతన ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో అమలాపురం మాజీ శాసనసభ్యులు, అసెంబ్లీ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ అయితాబత్తుల ఆనందరావు ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఆయన మాట్లాడుతు ముఖ్యమంత్రిగా జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రానికి రావలసిన కంపెనీలు వెనక్కు వెళ్ళిపోయాయని విమర్శించారు.రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని పేర్కొన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ 165 స్థానాలను కైవసం చేసుకుని అధికారంలోకి వస్తుందని అన్నారు.లోకేష్ పాదయాత్రతో వైసీపీకి వణుకుపుడుతుందని అన్నారు.

## నమ్మి మోసపోయాం : వరుపుల రాజా



అధికారంలో ఉన్న, ప్రతిపక్షంలో ప్రజల పక్షాన,పేదల పక్షాన నిలిచే వ్యక్తి వరుపుల రాజా అని అందుకే టీడీపీ చేరుతున్నామని సిరిపురం గ్రామానికి చెందిన వైస్సార్సీపీ కార్యకర్తలు తెలిపారు. గత ఎన్నికలలో రాజశేఖర్ రెడ్డి బిడ్డని నమ్మి వైస్సార్సీపీకి పని చేసి అన్ని విధాలుగా మోసపోయాం అన్నారు. అందుకనే సిరిపురంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేయాలి అనే కసితో అందరూ ఒక్కటిగా పనిచేస్తాం అని, వరుపుల రాజాను అత్యధిక మెజారిటీతో గెలిపించుకొంటామన్నారు. ప్రత్తిపాడు టీడీపీ కార్యాలయంలో సుమారు 60 కుటుంబాలకు టీడీపీలోకి ఆహ్వానించారు.

# ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం చేసిన వైసిపి : గొల్లపల్లి



వైస్సార్సీపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ లకు గత ప్రభుత్వం ఇచ్చిన 27 పధకాలను రద్దు చేసి తీరని అన్యాయం చేసిందని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. సఖినేటిపల్లి గ్రామంలో గ్రామశేఖ అద్యక్షులు అయినవిల్లి ఏడుకొండలు ఆధ్వర్యంలో జరిగిన ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గొల్లపల్లి సూర్యారావు, పరిశీలకులుగా చిటికెల రామ్మోహనరావులు పాల్గొని పన్నెండు వందల కుటుంబాలను సందర్శించి ప్రజాభిప్రాయాన్ని సేకరించినారు. ఈ సందర్భంగా జరిగిన రచ్చబండ కార్యక్రమంలో మాజీమంత్రి గొల్లపల్లి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల వేల కోట్ల సబ్ నిధులు దారిమళ్లించారు, ఎస్సీ ,ఎస్టీ కార్పొరేషన్ల బ్యాంకు లింక్ లోన్లు రద్దు చేశారు. భూమి కొనుగోలు పథకం రద్దు, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ రద్దు, కులాంతర వివాహాల ప్రోత్సాహం రద్దు, నేషనల్ షెడ్యూల్డ్ కాస్ట్స ఫైనాన్స్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే కేంద్ర ప్రాయోజిత పథకాలను నిలిపివేశారన్నారు. అంబేద్కర్ విదేశీ విద్యా స్కీమ్ రద్దు, ఉద్యోగుల స్టడీ లీవ్ పూర్వస్థితిని మార్చివేయడం జరిగిందన్నారు. ఏపీ స్టడీ సర్కిల్స్, అంబేద్కర్ స్టడీ సర్కిల్స్ రద్దు,బుక్ బ్యాంక్ స్కీమ్ రద్దు. ఇళ్ల స్థలాలు ఇచ్చే క్రమంలో 34 లక్షల ఇళ్ల కోసం 11,000 ఎకరాల అసైన్డ్ భూములు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ప్రధాన మంత్రి ఆదర్శ్ గ్రామ యోజన పదకం లోఎస్సీ జనాభా 50% ఉన్న షెడ్యూల్డ్ కులాల మెజారిటీ గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం కేటాయిం చిన కేంద్ర ప్రాయోజిత పథకం 'ప్రధాన్ మంత్రి ఆదర్శ్ గ్రామ యోజన' నిధులు దారి మళ్లించారు. స్టాండప్ ఇండియా ద్వారా ఎస్సీ ఎస్టీలకు రుణాలు ఇచ్చే కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు చెయ్యడం లేదు. ఎస్సీ నియోజకవర్గాలకు కేంద్ర బిందువుగా ఉండి ఎస్సీ నియోజక వర్గాలలో నిర్మించబడుతున్న అమరావతి రాజధానిని నిర్వీర్యం చేయడంతో దళి తుల భవిష్య త్తును నాశనం చేశారు. జగనన్న విద్యా దీవెన, జగన న్న వసతి దీవెన ద్వారా కన్వీనర్ కోటా మినహాయించి, మిగతా ఏ కోటాలో చేరిన ఉపకార వేతనాలు ఉండ వని జి.ఓ.నం 77 ఇచ్చి విద్యార్థులను మోసం చేశారన్నారు.


## యధేచ్ఛగా సాగుతున్న అక్రమ క్వారీ : ముద్దరబోయిన వెంకటేశ్వరరావు



ప్రభుత్వ పెద్దలు కొందరు అక్రమక్వారీలో తల మునకలు అయితే ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కల్పించాల్సిన పోలీస్ ఇతర శాఖలు తమ విధులను పట్టించుకోకపోవడంపై అక్రమ క్వారీయం యధేచ్చగా సాగుతుందని, శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన.వెంకటేశ్వరరావు అన్నారు. ఆగిరిపల్లి మండల కృష్ణవరం, సగ్గురు గ్రామాలలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ నిధులు మొదలు నోటి దగ్గర కూడు దాక అంతా లూటీ చేస్తున్నారన్నారు. గత మూడున్నర సంవత్సరాలలో రాష్ట్రంలో లక్షల కోట్ల ప్రజాధనాన్ని ప్రభుత్వ అవినీతి మింగేసిందన్నారు. గత మూడేళ్లలో మన రాష్ట్రంలో ప్రతి ఎనిమిది గంటలకు ఒక ఆడబిడ్డ అత్యాచారానికి బలవుతుందని మన నూజివీడు నియోజకవర్గంలో కేవలం నెల రోజుల్లో నలుగురు హత్యకు గురయ్యారంటే ఇక్కడ శాంతి భద్రతల పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఇక సామాన్యుడు బతికే రోజులు కనబడడం లేదని నిత్యవసరాలు, విద్యుత్ చార్జీలు ఆస్తి పన్ను, చెత్త పన్ను కనబడిన ప్రతిదాని పైన పన్నులు విధిస్తూ సామాన్యుడిని ఈ ప్రభుత్వం దోచుకుంటుందన్నారు.

## సాగునీరు అందించలేని అసమర్ధ ప్రభుత్వం

వైసిపి ప్రభుత్వం రైతులను నట్టేట ముంచుతోందని రామచంద్రపురం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం ఆవేదన వ్యక్తం చేశారు. కాజులూరు మండలం దుగ్గుదుర్రు గ్రామంలో నీరు లేక ఎండిపోతున్న వరి పొలాలను శనివారం ఆయన పరిశీలించారు.15 రోజులుగా కాలువల ద్వారా నీరు రాకపోవడంతో చేలు



ఎండిపోతున్నాయన్నారు. విద్యుత్ మోటార్లను వినియోగించి నీరు తోడుకుందామంటే కరెంటు ట్రాన్స్ఫర్ కూడా కాలిపోయి 20 రోజులు అయినా పట్టించుకునే అధికారులు లేరు అని వాపోయారు.దీంతో రైతులు డీజిల్ ఇంజన్లతో సొంత ఖర్చులు పెట్టుకుని చేలకు నీరు పెట్టుకుంటున్నారని చెప్పారు. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు.దాల్వా పంటకు నీరు అందించలేమని ముందే ఇరిగేషన్ అధికారులు చెప్పి ఉంటే రైతులు పంటలు వేసేవారు కాదని వాపోయారు. ముఖ్యంగా కౌలు రైతులు కౌలు ఎలా చెల్లించాలి పెట్టిన పంటకి ఎకరానికి 30 వేలు పెట్టుబడి పెట్టి పెట్టుబడిని ఎలా రాబట్టాలి అని వాపోతున్నారు ,రైతులకు ఏర్పడిన నష్టాన్ని ప్రభు త్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/

'మా దరిద్రం నువ్వే జగన్' అంటున్నారు. అమరావతి నిర్మాణం ఆపేసిన జగన్, రాజధాని నిర్మిస్తున్నాని చెప్పి బ్యాంకుల నుంచి రూ.3 వేల కోట్ల రుణం తీసుకున్నారు.

– కొమ్మారెడ్డి పట్టాభిరామ్, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి





## వైసిపిని ఎలా నమ్మాలంటూ వినూత్న నిరసన

వైసిపి నూతనంగా రూపకల్పన చేసిన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమము ఈ నెల 13 వ తేదీన ప్రారంభం కానున్న తరుణంలో ఈ రాష్ట్రానికి , నియోజక వర్గానికి వైసిపి చేసేదేమీ లేదని వైసిపిని ఎలా నమ్మాలి అంటూ నిరసనగా ఒక్క ఛాన్స్ అయిపోయింది బి మరో ఛాన్స్ లేనేలేదు సైకో పోవాలి సైకిల్ రావాలి.. అంటూ ప్రధాన కూడలిలలో గోడ పత్రికలు అంటించి నిరసన తెలిపిన విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 51 వ డివిజన్ టిడిపి నాయకులు.



## ఆలపాటి ఇంటింటికి ప్రచారం

తెనాలి మండలం ,(కొలకలూరు) ఖాజీ పేట గ్రామంలో మూడవ రోజు జరిగిన "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో ఆలపాటి పాల్గొని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ వైసీపీ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే చేస్తున్న అరాచకాలు, దోపిడీ గురించి వివరించారు. ఈ రాష్ట్రంలో మిమ్మల్ని బాధించే అంశాలు ఏవి అని వారిచే మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ డిక్లరేషన్ పూర్తి చేయించారు. కార్యక్రమంలో ఖాజీ పేట , కొలకలూరు గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు,నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులు,తెనాలి నియోజకవర్గ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఒక్క ఛాన్సే.. మరో ఛాన్స్ లేదు...

వైసిపి నూతనంగా రూపొందించిన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమము మీద తీవ్ర స్థాయిలో మండి పడ్డ విజయవాడ పశ్చిమ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్ ఎస్ బేగ్, పెందుర్తి శ్రీనివాస్. ఈ మేరకు నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఒక్క ఛాన్స్ అయిపోయింది మరో ఛాన్స్ లేనేలేదు అంటూ టీమ్ టిడిపి విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు కలసి గోడ పత్రికలు విడుదల చేయటం జరిగింది. అనంతరం పత్రికా సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వాన్ని జగన్ మోహన్ రెడ్డిని ఉద్దేశించి ప్రశ్నల వర్షం కురిపించారు .



## పాలగాని బసవయ్య విగ్రహావిష్కరణ

ఈపూరు మండలం ఇనుమళ్ళ గ్రామంలో టిడిపి నాయకులు మండల తెలుగు రైతు కమిటీ అధ్యక్షులు పాలగాని రామాంజనేయులు తండ్రి మాజీ సర్పంచ్ పాలగాని బసవయ్య విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు . ,పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు, వినుకొండ మాజీ శాసనసభ్యులు జి.వి.ఆంజనేయులు. ఇంకా రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## కొండపల్లి మున్సిపాలిటీ 28వ డివిజన్‌లో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'



కొండపల్లి మున్సిపాలిటీ 28వ డివిజన్ (బొమ్మల కాలనీ)లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఈరోజు చేసిన ఆరోపణలను ఖండిస్తున్నా.. లోకేష్ బాబు యువగళం పాదయాత్ర మీద, చంద్రబాబు మీద తాడేపల్లి స్క్రిప్ట్ చదివేశారు ! అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐకానిక్ బ్రిడ్జి క్యాన్సిల్ అయ్యింది. వైకుంఠపురం బ్యారేజి పనులు క్యాన్సిల్ చేశారు, పవిత్ర సంఘమం హారతి ఆపేశారు.. పవిత్ర సంఘమాన్ని కుడా ఈవిధంగా అపవిత్రం చేశారు. ఈ కొండపల్లి ఖిల్లా కి మెట్ల దారిని అసాంఘిక శక్తులకు నిలయం చేశారని దేవినేని ఉమ మండిపడ్డారు.

## కోడెల ఆశయ సాధన కోసం కృషి చేస్తున్న చదలవాడ



ఎన్టీఆర్ స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చి కోడెల ఆశయ సాధన కోసం కృషి చేస్తున్న డా.అరవింద బాబును ప్రజలు ఆదరించాలని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జి.వి.ఆంజనేయులు,మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు.రొంపిచర్ల మండలంలో సంతగుడిపాడు గ్రామంలో గురువారం రాత్రి టీడీపీ ఆధ్వర్యంలో "ఇదేం కర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్–ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబుతో పాటు టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జి.వి.ఆంజనేయులు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారికి టీడీపీ నాయకులు,కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.ఆ గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యం పై గ్రామస్తులకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జి.వి.ఆంజనేయులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి గా జగన్ పూర్తిగా విఫలమయ్యారని అన్నారు.వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్ సి,ఎస్.టి,బిసి,ముస్లిం,మైనారిటీ వర్గాల పై దాడులు పెరిగిపోయామని అన్నారు.చంద్రబాబు నాయుడు హయాంలో నూతనంగా ఏర్పడిన ఈ రాష్ట్రానికి కంపెనీలు వచ్చి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించటం జరిగిందని అన్నారు.6 లక్షల మందికి ప్రభుత్వ ఉద్యోగములు కల్పించటం జరిగిందని అన్నారు.ముఖ్యమంత్రి జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రానికి రావలసిన కంపెనీలు వెనక్కు వెళ్ళిపోయాయని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని పేర్కొన్నారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో రైతాంగం పూర్తిగా నష్టపోయారని టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి రైతు ఉత్పత్తులను మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేస్తామని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. వత్సవాయి మండలం కంభంపాడు గ్రామంలో రాష్ట్ర తెలుగు రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టి అనంతరం రైతుల వద్ద నిలువ ఉన్న ప్రత్తిని పరిశీలించి



రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ ఈ ఏడాది అకాల వర్షాల వల్ల ప్రత్తి దిగుబడులు గణనీయంగా తగ్గాయి అని అదే సమయంలో ప్రత్తి కి కనీస ధర కూడా లేకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు.

చైతన్యరథం

రాబోయే రోజుల్లో వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు, అక్రమాలు ప్రజల్లోకి తీసుకు వెళ్ళాలి. ఈ ప్రభుత్వంపై పోరాడటానికి యువత, మహిళలు, రైతులు, అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలి.

– నక్కా ఆనంద్ బాబు, మాజీ మంత్రి



https://www.telugudesam.org/

# మైనారిటీలకు లబ్ధి చేకూర్చింది టిడిపినే : అబ్దుల్ రహీం



గూడూరు నియోజకవర్గంలో ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమంలో భాగముగా మాజీ శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్ సూచనల మేరకు పార్లమెంట్ మైనారిటీ అధ్యక్షులు జలీల్ అహ్మద్ ముఖ్యఅతిధిగా,నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు అబ్దుల్ రహీం అధ్యక్షతన పట్టణంలోని పార్టీ కార్యాలయం నందు మైనారిటీ నాయకులతో మాట్లాడుతూ మన మైనారిటీలకు లబ్ధి చేసింది ఒక్క తెలుగుదేశం పార్టీ తప్ప ఇంకొక పార్టీ లేదు అని అన్నారు. మొట్టమొదటిగా స్వర్గీయ నందమూరి తారకరామారావు మన కోసం కార్పోరేషన్ ఏర్పాటు చేసి దాని ద్వారా మనకు లోన్లు అందించి జీవనోపాధి కల్పించారు. నారా చంద్రబాబునాయుడు రంజాన్ సందర్భంగా చంద్రన్న తోఫా అందించారు. మన కుటుంభంలో ఎవరైనా పెళ్లి చేసుకుంటే వెంటనే 15 రోజులలో వారికి వారి అకౌంట్‌లలో దుల్హన్ పథకం కింద డబ్బులు వేసే వాళ్ళని, హజ్ యాత్రకు వెళ్ళాలంటే పేదవారు వెళ్ళలేని పరిస్థితి. అటువంటి సంధర్భంలో మా నాయకుడు చంద్రబాబు నాయుడు పేదవారికి సబ్సిడీ అందించి హజ్ యాత్రకు పంపించేవారు. కార్పోరేషన్ ద్వారా 2 లక్షల రుపాయిలు అందించి చిన్న వ్యాపారం చేసుకుని జీవనోపాధి గడిపే అవకాశం మనకు కల్పించారు. కాని ఈ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి మైనారిటీలకు మేము అది చేస్తాం ఇది చేస్తాం అని దొంగ హామీలు ఇచ్చి మన ఓట్లు వేయించుకుని మన మైనారిటీ వాళ్ళకు ఏం చేసిందో అక్కడ ఉన్న మైనారిటీ లు ఆలోచించుకోవాలి.అధికారంలోకి వచ్చి 4 సంవత్స రాలు గడిచిన తరువాత ఇపుడు ఎలక్షన్ వస్తున్నాయ్ అని ప్రభుత్వం నిన్న మైనారిటీల కోసం పెళ్లి కానుక అందిస్తున్నాం అని పబ్లిసిటీ ఇస్తుంది. ఇన్ని సంవ త్సరాలలో గుర్తురాని మైనారిటీలు ఇపుడు ఎందుకు గుర్తుకు వచ్చిందో మైనారిటీలు అర్ధం చేసుకోవాలి. దానికి కూడా కొన్ని షరతులు పెట్టి ఇస్తుంది 10వ తరగతి పాస్ అయిన వారికి మాత్రమే ఇస్తాం అనడం సిగ్గు చేటు. అలాగే మన యువనాయకుడు నారా లోకేష్ బాబు చేపట్టిన యువగలం పాదయాత్రకు మద్దతుగా మన మాజీ శాసన సభ్యులు చేపట్టిన ఇంటింటికి తెలుగుదేశం పాదయాత్ర కు మన మైనారిటీలు అందరం వారికి స్వాగతం పలికి సంఘీబావం తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నజారుద్దిన్, నజీర్, పట్టణ మైనారిటీ అధ్యక్షులు అలీ హుస్సేన్, కోటసంసుద్దిన్,జహంఘీర్,నూరుళ్ళ,బాబు,ముర్తుజా, సద్దాం, మొబిన్, పర్వీన్, సయ్యద్,సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరు నియోజకవర్గంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం



కోట్ల ఆధ్వర్యంలో ఆలూరు నియోజకవర్గంలో విజయవంతంగా సాగుతున్న ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ప్రస్తుత జగన్ ప్రభుత్వం అనుసరిస్తున్న రాజ్యాంగ విరుద్ధ,అనైతిక పాలనకు వ్యతిరేకంగా"ఇదేమిఖర్మ మనరాష్ట్రానికి" అనే కార్యక్రమం ప్రారంభించారు. ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇంచార్జి, ఎమ్మెల్యే శ్రీమతి కోట్ల సుజాత మ్మ,ఆలూరు మండలం మనేకుర్తి గ్రామంలో పర్యటిస్తూ జగన్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక పాలనా విధానాలను ప్రజలకు వివరిస్తూ వారి నుండి రాతపూర్వక పాత్రలను తీసుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో మనేకుర్తి, గోనెహాల్,అంగసకల్లు గ్రామాల, నాయకులతో పాటు ఆలూరు మండలం , నాయకులు, కార్యకర్తలు వివిధ హొదాలలో ఉన్న నాయకులు,నందమూరి అభిమానులు,తెలుగుయువత, యూత్ అలాగే అనుబంధ సంఘాలు,కోట్ల అభిమా నులు అందరూ భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.

## బాలకృష్ణారెడ్డి నగర్‌లో అభివృద్ధి జాడేది? : మాలేపాటి సుబ్బనాయుడు



కావలి పట్టణ 16వ వార్డులో టిడిపి కావలి నియోజకవర్గ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బనాయుడు ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని 21వ రోజు నిర్వహిం చారు.టిడిపి నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరిగి జగన్ చేతగాని పరిపాలనను వివరించడంతోపాటు స్థానిక సమస్యలు తెలుసు కున్నారు.ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడు తూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత కావలిలో రెండుసార్లుగా శాసనసభ్యులుగా ఎన్నికైన రామిరెడ్డి ఏదైనా ఒక్క అభివృద్ధి పని చేశారా అని ప్రశ్నించారు ? ఈ బాలకృష్ణ రెడ్డి నగర్ లో ఏ అభివృద్ధి పని జరిగినా టిడిపి హయాంలోనే జరిగిందని, అభి వృద్ధి అనే పదానికి అర్థం తెలియని విధంగా బాలకృష్ణారెడ్డి నగర్ ప్రజలు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారం అడ్డుపెట్టుకొని తమ పార్టీ వారిని ఇబ్బందులు పెడితే సహించేదిలేదని హెచ్చరించారు. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం పేద ప్రజలను దోచుకు తినడ మే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు.ఇక్కడి శాసన సభ్యులు ప్రజలను పట్టించుకునే దాఖలాలే లేవని మండిపడ్డారు.

## వైఎస్సార్ కళ్యాణమస్తు పేదల పాలిట శాపం : పనబాక భూలక్ష్మీ

వైఎస్ఆర్ కళ్యాణమస్తు... పేదల పాలిట శాపమని, వైయస్సార్ కళ్యాణమస్తుకు ఇచ్చిన ఖర్చు కంటే పబ్లిసిటీకి ఇచ్చిన ఖర్చ ఎక్కువని, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ మహిళా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి అన్నారు. వైఎస్ఆర్ పార్టీ ప్రభుత్వానికి తెలిసిన విద్యలు రెండే రెండు...ఒకటి బటన్ నొక్కడం, రెండు నోరునొక్కడం.వైఎస్ఆర్ పార్టీని విమర్శించిన, ప్రశ్నించిన కేసులు పెట్టి నోరు నొక్కుతున్నారు.నిన్నటి రోజున ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్ కళ్యాణమస్తు పథకానికి బటన్ నొక్కినారు.. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చంద్రన్న పెళ్లి కానుక రద్దుచేసి 19-09-2019 నా వైయస్సార్ కళ్యాణమస్తుగా పేరు మార్చి జీవో నెం:105 జారీ చేసి 02-04-2020 నుండి అమల్లోకి వస్తుందని ఊరించి ఊరించి ఎన్నికలకు ఒక సంవత్సరానికి ముందు నిన్నటి రోజున బటన్ నొక్కడం జరిగింది.




ఎన్నికల కోడ్, దరఖాస్తుల ప్రక్రియ పూర్తి కాకపోవడం వంటి కారణా లతో అప్పట్లో 2 వేల మందికి పెళ్ళికానుక అందలేదు. మరి వైసీపీ సర్కార్ అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరం కావస్తున్న విదేశీ విద్య తరహాలో మూడే ళ్లు పాటు వైఎస్ఆర్ కళ్యాణమస్తుని గాలికి వదిలేసి 4536 మందికి కళ్యాణం మస్తు అందిస్తున్నట్టుగా బటన్ నొక్కారు.మూడున్నర సంవత్సరంలో పెళ్లిళ్లు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు ఏం న్యాయం చేస్తారు?

## బిసిలకు అన్యాయం చేసిన జగన్

నియోజకవర్గ కార్యాలయం నందు ఒంగోలు మాజీ శాసనసభ్యులు శ్రీ దామచర్ల జనార్ధన్ రావు ఆదేశాల మేరకు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ సెల్ అధ్యక్షులు బలగాని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా ఒంగోలు నియోజకవర్గ పరిశీలకులు ఇనుకొండ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. నాయకులూ మాట్లాడుతూ ఒంగోలు నియోజకవర్గం అభివృద్ధి దామచర్ల



జనార్ధన్ శాసనసభ్యులుగా ఉన్నప్పుడు మాత్రమే జరిగిందని, బీసీలకు తెదేపా ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు అందజేశారని అన్నారు. అలాగే జగన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో బిసి. కార్పొరేషన్ ని నిర్వీర్యం చేశారన్నారు. భవిష్యత్‌లో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీసీలంతా తెలుగుదేశం పార్టీకి అండగా వుండాలని కోరారు. బీసీ ప్రజల సంక్షేమం కోసం చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, దేశ చరిత్రలో కార్యకర్తలకు భరోసా నిచ్చారన్నారు.

# రాయలసీమ

చైతన్యరథం

https://www.telugudesam.org/



జగన్ మొండిగా మూర్ఖంగావ్యవహరిస్తూ ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లిస్తున్నారు. ఇటువంటి విషయాలు గోప్యంగా వుంచినా దాగవు.

– దామచర్ల జనార్ధన్, మాజీ ఎమ్మెల్యే



## శ్రీనివాస్‌రెడ్డికి పరామర్శ

రోడ్డు ప్రమాదంలో గాయపడిన తెలుగుదేశం పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి తనయుడు సాయి శ్రీనివాస్ రెడ్డిని శనివారం పరామర్శించిన మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు.



## యువగళం పాదయాత్రలో దొమ్మాలపాటి

15 వ రోజు యువగళం పాదయాత్రలో భాగంగా చిత్తూరు జిల్లా, శ్రీరంగరాజపురం నుండి, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తో కలిసి పాదయాత్రలో పాల్గొన్న మదనపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు , నియోజకవర్గ ఇన్చార్జి దొమ్మలపాటి రమేష్.



## రాజుపాలెంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రొద్దుటూరు నియోజకవర్గం రాజుపాలెం మండలం వెలవలి గ్రామం పరిధిలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తున్న వెలవలి పద్మనాభరెడ్డి , జాకీర్ ,రాజుపాలెం మండల కన్వీనర్ ధని రెడ్డి విశ్వనాధ రెడ్డి, రాష్ట్ర రైతు ఉపాధ్యక్షుడు కసిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, వెంగళయపల్లె శీను ముదిరెడ్డి రాకేష్ రెడ్డి నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు.



## రోడ్డు ప్రమాదంలో శ్రీనివాస్‌రెడ్డికి గాయాలు

పశ్చిమ రాయలసీమ టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కుమారుడు సాయి శ్రీనివాస్ రెడ్డి కు రోడ్డు ప్రమాదం. ఎన్నికల ప్రచారం నిమిత్తం కళ్యాణదుర్గం వస్తుండగా బోరంపల్లి – ఒంటిమిద్ది గ్రామాల మధ్య శ్రీదేవి డిగ్రీ కాలేజ్ ఎదురుగా రోడ్డు ప్రమాదం జరిగింది. కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న టీడీపీ యువనేత డాక్టర్ ఉన్నం మారుతి చౌదరి హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని అక్కడ వైద్యులతో మాట్లాడి అనంతరం మెరుగైన చికిత్స కోసం అనంతపురంకి తన వాహనంలో తరలించారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా చిత్తూరు జిల్లా చిత్తూరు నియోజకవర్గ పరిధిలో ఉన్న వివిధ కళాశాలల అధ్యాపకుల ను మరియు వివిధ పాఠశాలల లోని ఉపాధ్యాయుల ను కలిసి తమకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరిన టిడిపి బలపరిచిన తూర్పు రాయలసీమ పట్టభద్రుల ( ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాలు) ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్. కంచర్ల శ్రీకాంత్.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## ఇంటింటికి ప్రచారం



పెండ్లిమర్రి మండలంలోని మాచనూరు గ్రామపంచాయతీలో జరిగిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి. ఆ గ్రామానికి నరసింహారెడ్డి వెళ్లినప్పుడు పంచాయతీ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున గజమాలతో సత్కరించి డబ్బు వాయిద్యాలతో బాణ సంచులతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శనగ పంటను ధ్వంసం చేసిన వైసిపి నాయకులు



శ్రీకాళహస్తి నియోజకవర్గం, తొట్టంబేడు మండలం, చిట్టత్తూరు గ్రామం నందు మురళి కృష్ణ రెడ్డి అనే రైతు వేసిన 5 ఎకరాల లో 70 రోజులు వేరుశనగ పంటను రాత్రికి రాత్రికి ట్రాక్టర్ లు తెచ్చి వైసీపీ నాయకులు దున్నడం జరిగింది. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ రాక్షస పాలనలో రోజురోజుకీ దౌర్జన్యాలు ఎక్కువ అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 20 రోజుల్లో చేతికి అందే పంటని నేలపాలు చేసే దానికి వాళ్లకు మనసు ఎలా వచ్చింది అంటూ కన్నీళ్లు పెట్టుకున్నారు , ఈ దౌర్జన్యకాండకు పాల్పడిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలని తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. న్యాయం జరిగే వరకు పోరాడుతామని లేని పక్షంలో ఆత్మహత్య చేసుకుంటామని కన్నీరు పెట్టుకొని వినిపించారు. బాధిత రైతుకు టీడీపీ నాయకులు అండగా నిలిచారు. రైతుకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామన్నారు. రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, తొట్టంబేడు మండల అధ్యక్షుడు గాలి మురళి నాయుడు, తిరుపతి పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు చక్రాల ఉష, రావిళ్ళ ముని రాజా నాయుడు, శ్రీకాళహస్తి పట్టణ టౌన్ అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు, రైతు విభాగం పార్లమెంట్ ఉపాధ్యక్షుడు ప్రకాష్ నాయుడు,సత్రవాడ ప్రవీణ్ , ప్రతాప్ తదితరులు రైతుకు మద్దతుగా నిలిచారు.

# లోకేష్ పాదయాత్రలో పోలీసుల అత్యుత్సాహం



అడుగడుగున లోకేష్ పాదయాత్రకు అడ్డంకులు పెడుతున్న పోలీసుల నిరంకుశ వైఖరిపై పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు వేణుగోపాల్ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర గంగాధర్ నెల్లూరు పోలీస్ స్టేషన్ పరిధి బంగారు రెడ్డి పల్లి పంచాయతీ, సంశిరెడ్డి పల్లి లో జరుగుతుండగా పోలీసు వారు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఎందుకు అడ్డుకుంటున్నారు తోపులాట ఎందుకు అని ప్రశ్నించడంతో అక్కడ విధుల్లో ఉన్నటువంటి గంగాధర నెల్లూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ అనిల్ కుమార్, డి రాకేష్ ని చెంపపై కొట్టారు. మీరెవరు నన్ను ప్రశ్నించడానికి అంటూ అసభ్య పదజాలంతో దూషించారు. రాకేష్‌ని శారీరకంగా గాయపరచడంతోపాటు బూతులు తిట్టి అసభ్యంగా మాట్లాడి అవమానించారు. అందువలన బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా తిరుపతి జిల్లా సూపరింట పోలీసు కార్యాలయంలో వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ, నగర అధ్యక్ష కార్యదర్శులు చినబాబు, మహేష్ యాదవ్,ఊట్ల సురేంద్ర నాయుడు,ప్రకాష్,పార్టీ సీనియర్ నాయకులు ఒక విజయ్ కుమార్, అనిత, హేమావతి, జుబేదా,విశ్వనాథం, రాజారామ్, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొని జయప్రదం చేశారు.

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/

సైకో పోయి సైకిల్ వచ్చిన వెంటనే రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు రాబోతున్నాయి. పెట్టుబడులు పెట్టడానికి అందరూ సిద్ధంగా వున్నారు. టిడిపి ప్రభుత్వం ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్నారు.

– నారా లోకేష్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి



## కాకినాడ రూరల్ లో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'




కాకినాడరూరల్ నియోజకవర్గం "నేమం " గ్రామంలో తెలుగుదేశం పార్టీ చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఉపాధ్యక్షులు పేరాబత్తులరాజశేఖర్, ప్రధానకార్యదర్శి పెంకే శ్రీనివాసబాబా,వాసిరెడ్డి ఏసుదాసు లకు స్థానికనాయకులు,మహిళ లుఘనస్వాగతం పలికారు.ఈసందర్బంగానాయకులు ఇంటింటికి వెళ్లి ప్రజా మస్యలు అడిగి లిఖితపూర్వకంగా నమోదుచేశారు. అనంతరం రచ్చబండలో మాట్లాడుతూ,గ్రామాలలో కనీసమౌలికసదుపాయాలు కూడాలేవని,త్రాగునీరు,కరెంటు,దుర్భరమైన రోడ్లు, మొదలైన సమస్యలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, లోకేష్ పాదయాత్రకు ప్రజల నుండి వస్తున్న స్పందన చూసి,పాదయాత్ర ను ఎలాగైనా అడ్డుకోవాలని పోలీసులను అడ్డుపెట్టుకొని ఆటంకాలు సృష్టిస్తున్నారన్నారని అన్నారు.ఈకార్యక్రమంలో మండలపార్టీఅధ్యక్షులుసీతయ్యదొర,దుర్గారావు, రాజశేఖర్,శివ,సత్యం, రాజబాబు, శేషు,కాకరపల్లి చలపతిరావు,కొల్లాబత్తుల అప్పారావు,బొడ్డు నూకరాజు,మల్లేష్, వినాయక్, తదితర నాయకులు, కార్యకర్తలు,పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు.

## జగ్గయ్యపేటలో అన్న క్యాంటీన్



జగ్గయ్యపేట పట్టణంలో శ్రీరాం తాతయ్య అధ్వర్యంలో నిర్విరామంగా 187 రోజులు గా కొనసాగుతున్న జగ్గయ్యపేట అన్నా క్యాంటీన్ . జగ్గయ్యపేట అన్న క్యాంటీన్లో 187 వ రోజు జగ్గయ్యపేట నియోజకవర్గం పరిధిలో పేదలకు ఆహారం పంపిణీ చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని శ్రీరాం రాజగోపాల్ తాతయ్య గారు,శ్రీరాం చినబాబు , మైనేని రాధాకృష్ణ, పద్మనాభుని కుటుంబరావు, భీమవరం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో ప్రారంభించారు.



ప్రజలు కష్టా లు తీరాలంటే సైకో పోవాలి.. సైకిల్ పాలన రావాలి అంటూ టీడీపీ నాయకులు పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ జిల్లా, మైలవరం నియోజకవర్గం మైలవరం మండలం, మొర్సుమిల్లి గ్రామంలో శనివారం టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇదేం ఖర్మ... మన రాష్ట్రానికి కా ర్యక్రమంలో తెదేపా నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు గారు పార్టీ శ్రేణులతో కలసి పాల్గొన్నారు.



## మేరీ మాత చల్లని చూపు అందరిపై వుండాలి

గుణదల మేరి మాత మహెూత్సవాల్లో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ప్రత్యేక ప్రార్థనలు చేసారు. శనివారం ఉదయం నగరంలోని జరుగుతున్న గుణదల మేరి మాత మహెత్సవాల్లో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పాల్గొన్నారు. మహెూత్సవాల్లో భాగంగా మేరిమాతను దర్శించుకుని చర్చిలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ మేరిమాతను గుణదల కొండపై ప్రతిష్టించి 99 సంవత్సరాలు పూర్తి కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశంలోని పలు ప్రాంతాల నుంచి గుణదల మేరిమాత మహెూత్సవాలను వచ్చి మేరిమాతను దర్శించుకుని మొక్కలు తీర్చుకుంటారన్నారు. పత్రి ఏటా ఫిబ్రవరి 9,10,11 తేదిల్లో తిరునాళ్ళను నిర్వహిస్తూ భక్తులు మేరిమాతను సందర్శించి ప్రార్ధనలు చేయడం ఆనవాయితీగా వస్తోందన్నారు. దేవ దేవుడిని కన్న మేరిమాత చల్లని చూపి అందరిపై ఉండాలన్నారు. భక్తుల కోరిన కోర్కెలను మేరిమాత తీరుస్తుందని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## రోజా నోరు అదుపులో పెట్టుకోవాలి



రోజా నోరు అదుపులో పెట్టుకోకపోతే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవల్సి ఉంటుందని చిలకలూరిపేట నియోజకవర్గ మహిళా నేతలు హెచ్చరించారు.లోకేష్ పాదయాత్ర పై కారుకూతలు కూసే రోజాకి మాస్ వార్నింగ్ ఇచ్చిన చిలకలూరిపేట నియోజకవర్గ మహిళా నేతలు. ఈ సందర్భంగా రాష్ట మహిళా ప్రధాన కార్యదర్శి జరీనా సుల్తానా, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్ పర్సన్, షేక్ నజీరున్నీసా బేగం, చిలకలూరిపేట నియోజకవర్గ మహిళా ప్రధాన కార్యదర్శి పోపూరి లక్ష్మి, చిలకలూరిపేట నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు మిద్దెల వనితా బాయ్ లు ప్రసంగించడం జరిగింది. వారు మహిళా నేతలు మాట్లాడుతూ, టూరిజం శాఖామంత్రి రోజా గారు నోరు అదుపులో పెట్టుకో%ా% ఆంధ్రప్రదేశ్ మీ తాత దా? లేకపోతే వైఎస్ జగన్మోహన్ రెడ్డి అడ్డా కాదు%ా% ఆంధ్రప్రదేశ్ ప్రజల అడ్డా అని తెలుసుకో, నోటికి వచ్చినట్టు అవగాహన రాహిత్యంతో అవాక్కులు చవాక్కులు పేలితే చూస్తూ ఊరుకోమని చిలకలూరిపేట నియోజకవర్గ మహిళా నేతలు హెచ్చరించారు. రోజా నువ్వు రాక్షస జాతికి చెందిన ఇడింబి, సూర్పనక రాక్షసల లాంటి మహిళవు అని %ా%. నీమాటలు నీ ప్రవర్తన వల్ల మాకు అర్ధమైంది. నీలాంటి వారి మాటలు రాష్ట ప్రజలు నమ్మే పరిస్థితులలో లేరు రోజా! ఇప్పటికైన మీరు తెలుసుకోండి. నోరు అదుపులో పెట్టుకొని జాగ్రత్తగా మాట్లాడు లేకపోతే నీ తాట తీస్తాం అని హెచ్చరించారు.

## టిడిపి ప్రభుత్వ హయాంలో పక్కాగా రిజిస్ట్రేషన్లు

సెంట్రల్ నియోజకవర్గం పరిధిలోని న్యూ రాజరాజేశ్వరి పేట టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు పాల్గొని మీడియాతో మాట్లాడుతూ.. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2014 - 2019 అనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేదలకి గతంలో ఇచ్చినటువంటి ఇల్లు, అపార్ట్మెంట్స్, ఏవైతే రిజిస్ట్రేషన్స్ పెండింగ్ ఉన్నాయో రిజిస్ట్రేషన్ని స్టాంప్ డ్యూటీలు కూడా మినహాయింపు ఇచ్చి పేదవాళ్ళకి గజానికి 100 రూపాయలు చొప్పన చేతులు మారితే ఒక మనిషి దగ్గర నుంచి ఇంకొక మనిషి కొనుక్కున్న కూడా చాలామంది ఉన్నారని వారికి 200 రూపాయల చొప్పన, ఆరోజు జీవో నెంబర్ 74 ఇచ్చి జీవోలో స్పష్టమైన గైడ్లైన్సులను 2018లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండంగా ఇచ్చాము. ముఖ్యంగా అది విజయవాడ నగరంలో ఇక్కడ న్యూ రాజరాజేశ్వరి పేట అలాగే వాంబే కాలనీ ఈ రెండు ప్రాంతాలలో 7000 మందికి లబ్ధి చేకూరేటట్టుగా వారికి గతంలో ఇచ్చినటువంటి ప్రభుత్వము రిజిస్ట్రేషన్లు పక్కాగా జరిగి వారికి సంపూర్ణమైనటువంటి హక్కులు కల్పించేటువంటి విధముగా ఆరోజు జీవో నెంబర్ 74 ను తెలుగుదేశం ప్రభుత్వం తీసుకొచ్చిందని, దీనిని 2014లో ఇచ్చినప్పుడు ఈ న్యూ రాజరాజేశ్వరి పేట లోని ప్రభుత్వం నుంచే



సెంటర్స్ పెట్టి ప్రతి ఒక్క లబ్ధిదారులు ఎవరైతే ఉన్నారో ఇల్లు కొనుక్కున్నవారు కానీ, ఒరిజినల్ అలాంటియస్ కానీ ఇద్దరికీ కూడా ఆధార్ కార్డు వారి ఫోన్ నెంబర్ వారి ఫోటోలు అలాగే ఇంటి కొలతలు తీసుకొని 500 రూపాయలు కట్టించుకొని సర్వే చేశామని, ఈ జీవో నెంబర్ 74 లో ఉన్నటువంటి స్పష్టమైనటువంటి గైడ్లైన్స్ అమలు చేయడానికి వారి అందరికీ శాశ్వతంగా రిజిస్ట్రేషన్లు శాశ్వత హక్కును కల్పించడానికి జీవో నెంబర్ 74 ను ఇచ్చామని అన్నారు.చాలామంది రిజిస్ట్రేషన్లు చేసుకున్నారని అందరూ కూడా ఇల్లు కొనుక్కున్న వారు అలాగే చేతులు మారాక కొనుక్కున్న వారు అందరూ 500 రూపాయలు కట్టి వారు సర్వే చేయించుకున్నారని, దాని తర్వాత 40 గజాలు ఉన్నటువంటి ఇంటి లబ్ధిదారులు 4వేల రూపాయలు కట్టారని, ఒరిజినల్ ఎలా ఎవరి దగ్గర అయితే లబ్ధిదారుల దగ్గర నుంచి ఇతరులు కొనుక్కున్నారు వాళ్లు 8 వేల రూపాయలు కట్టారు వంద రూపాయలు చొప్పన 40 గజాలకి 4000, 200 రూపాయలు చొప్పన కొనుక్కున్నవారు ఎనిమిది వేలు, దాదాపుగా 2000 మంది డబ్బులు కట్టడం కూడా జరిగిందని అన్నారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు


https://www.telugudesam.org/

## ఆ సంవత్సరం ఈ రోజు

**1928**



లలిత్ మోహన్ శర్మ జయంతి. సుప్రీం కోర్టు 24వ ప్రధాన న్యాయమూర్తి. మాజీ అటార్నీ జనరల్ ఎల్.ఎన్.సిన్హా కుమారుడు.





శనివారం, 11 ఫిబ్రవరి 2023




## ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లింపు

బడుగు, బలహీన వర్గాలకు అంతిస్తున్నాం, ఇంత చేస్తున్నామని జగన్ సర్కార్ చెప్పడం ప్రకటనలకే పరిమితమైపోయింది. రాష్ట్రంలో జగన్ సర్కార్ విధానాల వల్ల ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు తీరని అన్యాయం జరుగుతోంది. సామాజికంగా వెనుకబాటుకు గురవుతున్న ఎస్సీ, ఎస్టీ వర్గాల వారిని జనాభా దామాషా ప్రకారం వారి నిధులు వారికే కేటాయించి, ఇతర వర్గాలలో అభివృద్ధి సూచీలతో ఉన్న వ్యత్యాసాలను తగ్గించడం కోసం ఉద్దేశించిన ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌కు 2013లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చట్టబద్ధత కల్పించింది. దీని ప్రకారం ఇది రెండు తెలుగు రాష్ట్రాలకు వర్తింపజేసింది. దీని ప్రకారం మారిన జనాభా ప్రాతిపదికన ఎస్సీ ఎస్టీ వర్గాల సంక్షేమానికి బడ్జెట్లో నిధులు కేటాయిస్తారు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న జగన్ ప్రభుత్వం తన ప్రాధాన్యత పథకాలకు నిధులను మళ్లించి వాటిని ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ఖర్చుల్లో చూపించడం వల్ల దళిత, గిరిజనుల వారికి కాకుండా, వారికి అవసరమైన పథకాలు విషయంలోనూ తీరని అన్యాయం జరగడమే కాకుండా వారి అవసరమైన పథకాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. దళిత, గిరిజనులను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్న రాజకీయ పార్టీలు వారి అభ్యున్నతికి ఉద్దేశించిన చట్టాల విషయంలో మరింత శ్రద్ధతో వ్యవహరించవలసిన అవసరం ఉంది. వైసీపీ సర్కార్ ఈ నిధులను చట్టం నిర్దేశించిన నిబంధన ప్రకారం ఖర్చు చేయడంలో ఆలక్ష్యం వహిస్తుందనడంలో ఎటువంటి అనుమానాలు లేవు. జగన్ సర్కార్ తన మానస పుత్రికైన నవరత్నాలకు సబ్ ప్లాన్ నిధులను మళ్లించి వాటిని ఎస్సీ ఎస్టీ ఖర్చులు చూపించడం దారుణమని చెప్పాలి. ఈ కారణంగా అట్టడుగు వర్గాలకు విద్య, వైద్యం, గృహ నిర్మాణం, వ్యక్తిగత మరుగుదొడ్లు, తాగు నీటి కల్పన, రోడ్ల సౌకర్యం వంటి విషయాలలో పూర్తిగా అన్యాయం జరుగుతుంది. గతంలో ఇచ్చిన స్వయం ఉపాధి పథకాలకు ప్రస్తుతం వైసీపీ సరిగా కొనసాగించ లేకపోవడం నిరుద్యోగ యువతకు ఉపాధి దొరక్క ఇబ్బందులు పడుతున్నారు. గిరిజన ప్రాంతాల్లో నేటికీ రోడ్లు లేని తండాలు అనేకం ఉన్నాయి. అక్కడ సరైన ఆసుపత్రులకు లేక సకాలంలో వైద్యం అందని పరిస్థితి నెలకొని ఉంది. విద్యా విషయంలోనూ వారికి తీరని అన్యాయం జరుగుతుంది. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ పటిష్ట అమలు కోసం ఉద్దేశించిన జిల్లా మానిటరింగ్ కమిటీల ఏర్పాటుతో పాటు సంబంధిత సమావేశాలు నిర్వహించడంలో జగన్ సర్కార్ ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదు. అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షించే దళిత, గిరిజన వర్గాల అవసరాలను తెలుసుకొని వాటికి కావాల్సిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించేందుకు ఉద్దేశించిన నోడల్ ఏజెన్సీల ఏర్పాటు. ఎస్సీ,ఎస్టీ స్టేట్ కౌన్సిల్ హై లెవెల్ వర్కింగ్ గ్రూప్ కమిటీ ఏర్పాటు విషయాలను వైసీపీ సర్కార్ ఏమాత్రం పట్టించుకోకపోవడం శోచనీయం. ఎందరో ఉద్యమాలు, త్యాగాలు చేసిన ఫలితంగా వచ్చిన ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ఆ నిరుపేదలకు అక్కరకు వచ్చేలా ఆలోచన చేయవలసిన అవసరం ఉంది.

# ఏపిలో చంద్రబాబు పవనాలు ప్రారంభం !




డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి

కాకి అరిస్తే ఇంటికి చుట్టాలు వస్తారని పల్లెల్లో అంటుంటారు. కారు మబ్బులు కమ్ముకుంటే వర్షం వస్తుందని పెద్దలు చెపుతారు. పాలక పక్షంలో తిరుగుబాటు జరిగితే ప్రతిపక్షం గాలి వీస్తుందని రాజకీయ పండితులు చెపుతుంటారు. పాలకులలో అవినీతి, అక్రమాలు పెరిగితే ప్రజల్లో తిరుగుబాటు వస్తుందని చరిత్ర రుజువు చేసింది. పలు కోణాలలో రాజకీయాలు పరిశీలిస్తే జగన్ పార్టీలో అసమ్మతి పెరుగుతున్నదని, ప్రజల్లో తిరుగు బాటు మొదలయ్యిందని స్పతమవుతున్నది. ఈ నేపథ్యంలో ఇప్పుడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా చంద్రబాబు గాలి వీస్తోంది. టిడిపికి అనుకూల పవనాలు కనిపిస్తున్నాయి. మూడేళ్ల క్రితం రాష్ట్రంలో జగన్ కు వ్యతిరేకంగా మాట్లాడాలంటే ప్రతి వారు భయపడే వారు. లాక్ డౌన్ కాలంలో కోవిడ్ కంటే జగన్ భయం ఎక్కువగా ఉండేది. జగన్‌ను వ్యతిరేకించిన వారిని నిర్దాక్షణ్యంగా అణచి వేశారు. నర్సీపట్నంలో దళిత డాక్టర్ సుధాకర్ మాస్క్ అడిగినందుకు వేదనకు గురై ప్రాణాలు పోగొట్టుకున్నారు. పలువురు టిడిపి అగ్రనాయకులు అరెస్టులకు గురయ్యారు. వైకాపా ఎంపి రఘు రామకృష్ణ రాజును పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి కొట్టారు. అయితే ఇప్పుడు పరిస్థితులు తారుమారయ్యాయి. జగన్ పైన పార్టీలోను, ప్రజల్లోనూ తిరుగుబాటు మొదలయ్యింది. ఒక్కొక్కరుగా ఎమ్మెల్యేలు అసమ్మతి గళం విప్పుతున్నారు. వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి రెండేళ్ల క్రితమే జగన్ తీరుపై అసహనం ప్రదర్శించారు. తరువాత పలు సార్లు ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఇప్పుడు. ఇప్పుడు నెల్లూరు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి జగన్, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి, ఇతర నేతలపై నిప్పులు చెరుగుతున్నారు. ఈ నేపథ్యంలో టిడిపి పట్ల పలువురు ఆకర్షితులు అవుతున్నారు. ఈ నెల 16వ తేదీన ప్రముఖ విశ్లేషకుడు మహాసేన రాజేష్ చంద్రబాబు సమక్షంలో టిడిపి కండువా కప్పుకుంటారు. వైకాపాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు, నలుగురు ఎంపీలు వైకాపాను వీడేందుకు సిద్ధంగా ఉన్నారని వార్తలు వస్తున్నాయి. ఎన్నికలు ఎప్పుడు జరిగినా టిడిపి 160 స్థానాలలో గెలుస్తుందన్న విశ్వాసం అందరిలో కనిపిస్తున్నది. ఇదిలా ఉండగా గత 16 రోజులుగా సాగుతున్న పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ యువగళం పాదయాత్ర వైకాపా గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. రోజు రోజుకు పాదయాత్రకు ప్రజల్లో పెరుగుతున్న ఆదరన చూసి వైకాపా శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి. సభలు, సమావేశాలకు జనం రాలేదంటూ ఫేక్ ప్రచారం చేస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వైకాపా అనుకూల చానళ్ళు, సోషియల్ మీడియా కార్యకర్తలు పాదయాత్రపై తప్పుడు కథనాలు సృష్టించడం పనిగా పెట్టుకున్నారు. శతృవు మనపై ఎక్కువగా దృష్టి పెట్టి ప్రావిమర్శలు చేస్తున్నాడంటే మనల్ని చూసి భయపడుతున్నాడని భావించాలని సైకాలజిస్టులు చెపుతుంటారు. ఇప్పుడు జగన్, లోకేష్ పాదయాత్ర చూసి ఆందోళన చెందుతున్నారనడంలో సందేహం లేదు. మొత్తం మీద రాష్ట్రంలో బాబు పవనాలు వీస్తున్నాయి. అవి ప్రభంజనంగా మారి జగన్ ప్రభుత్వానికి చరమ గీతం పాడుతాయి.

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



వైసిపి నేతలు నోరు అదుపులో పెట్టుకోవాలి. నోటికి ఏదోస్తే అది మాట్లాడితే సహించేది లేదు. అలా మాట్లాడే వాళ్లు ముందుగా ఆత్మవిమర్శ చేసుకోవాలి.

- గద్దె రామ్మోహన్, ఎమ్మెల్యే

## వివేకా హత్య కథ నడిపింది సీఎం దంపతులే

- నిమ్మకాయల చినరాజప్ప



వివేకానందరెడ్డి హత్య ఉదంతంపై జగన్ రెడ్డి, భారతి రెడ్డి నోరు తెరవాలి. హత్యతో తమకు ఎలాంటి సంబంధమూ లేకపోతే హత్య జరిగిన రోజు అర్ధరాత్రి 03-04 గంటల మధ్య అవినాశ్ రెడ్డితో నవీన్, కృష్ణమోహన్ రెడ్డి ఫోన్ల ద్వారా ఏం మాట్లాడారు? హత్య గురించి కాకపోతే అంత అర్ధరాత్రి వేళ ఏం మాట్లాడుతారు? జగన్ రెడ్డి, భారతి రెడ్డికి హత్యతో సంబంధం లేకపోతే, నాటి కాల్ డేటాను బయట పెట్టమని సీబీఐని కోరి తమ నిజాయితీని నిరూపించుకోగలరా? హత్య ఆనవాళ్లను అవినాశ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి ధ్వంసం చేశారు. ఆనవాళ్లను ధ్వంసం చేయడమంటే హత్యతో సమానమేనని ఎంపీ స్థాయి వ్యక్తికి తెలియదా? 70 ఏళ్ల వయసు, గుండె ఆపరేషన్ చేసుకున్న వివేకానంద రెడ్డి గుండెపై గుద్ది, గొడ్డలితో తలపై, చాతిపై అత్యంత పాశవికంగా నరికి హత్య చేశారు. అంతటి కిరాతకమైన ఘటన చూసిన తర్వాత కూడా పోలీసులకు ఫిర్యాదు చేయకుండా ఖననం చేసేందుకు ప్రయత్నించడం హత్యలో అవినాశ్ రెడ్డి పాత్ర చెప్పకనే తెలుస్తోంది. అయినా జగన్ రెడ్డి అవినాశ్ రెడ్డిని ఎందుకు వెనకేసుకు వస్తున్నారు? గొడ్డలితో అత్యంత కిరాతకంగా నరికి చంపినట్లు స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ గుండెపోటు అంటూ భారతి రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న సాక్షి ఛానళ్లో ఎందుకు వార్తలు నడిపించారు? వివేకా హత్య కేసులో అరెస్టైన డి.శివశంకర్ రెడ్డిని వైసీపీ నుండి ఎందుకు బహిష్కరించలేదు? హత్య కేసును విచారిస్తున్న సీబీఐ అడిషనల్ ఎస్పీ రాంసింగ్‌ను బెదిరించడం, అక్రమ కేసులు పెట్టడం జగన్ రెడ్డి ప్రోద్బలం లేకుండానే జరిగిందా? వివేకా హత్య కేసులో నిందితుడిగా అరెస్టైన దేవిరెడ్డి శివశంకర్ రెడ్డిని కోర్టు అనుమతి లేకుండా రిమ్స్‌కు తరలించడం వెనుక ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పాత్ర లేదని చెప్పగలరా? కడప ఎంపీ సీటు కోసమే వివేకానందరెడ్డి హత్య జరిగిందని జగన్ రెడ్డి సొంత చెల్లెల్లు చెప్పడం అబద్ధమా? సీబీఐ తన అఫిడవిట్ లో పేర్కొనడం అబద్దమా? 'జగనాసుర రక్త చరిత్ర బహిరంగం' పుస్తకాన్ని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, సీనియర్ నేతలు, టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమక్షంలో దేశం మొత్తం చూసేలా ఆవిష్కరిస్తే.. దానిపై పేరు లేదు అని చెప్పడం కుంటి సాకులు వెతకడమేనని ఆయనన్నారు.

## వైసీపీ నేతల నోట సంస్కారపు మాటలా?

- ఎం.ఎస్.రాజు

పోలీసులు వైసీపీ అనుబంధ సంస్థలా పనిచేస్తున్నారు. జనం లేని చోట వీడియోలు తీసి వైసీపీ సోషల్ మీడియాకు, సాక్షికి పంపుతున్నారు. జీతాలు ప్రజలు ఇస్తున్నారా, సజ్జల రామకృష్ణారెడ్డి ఇస్తున్నారా.? వీధి కుక్కల్లాగా పాదయాత్రపై మంత్రులు, ఎమ్మెల్యేలు మాట్లాడుతున్నారని రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎం.ఎస్.రాజు అన్నారు. వివేకా హత్యపై టీడీపీ పుస్తం వేసింది. హత్య జరిగినప్పుడు చంద్రబాబు ఏం చేశాడని పేర్ని అన్నారు. నాలుగేళ్లుగా మీరేం పీకారు.? సీబీఐ విచారణలో ఏం తేల్చారో ఆ పుస్తకంలో పొందుపరిచాం. హత్య జరిగాక అవినాష్ రెడ్డి, భారతీ, జగన్‌కు ఎందుకు ఫోన్ చేశారు.? రాజకోట రహస్యం సీబీఐ విచారణలో బయటపడింది. నారాసుర రక్త చరిత్ర అని గొడ్డలిని చంద్రబాబు చేతిలో పెట్టారు. హత్యకు ఎంత సుపారీ తేలింది. సామాన్యులు ఎవరూ వివేకాను హత్య చేయరు. వివేకాను చంపే అవసరం టీడీపీకి లేదు. హత్య చేయించింది అవినాష్ రెడ్డి..సహకరికంచింది జగన్ దంపతులు, అదే పుస్తకంలో వేశాం. చంద్రబాబు కుటుంబపై హేళనగా మాట్లాడితే కొడతామని చెప్పామన్నారు.

## వైసిపి నేతలు నోరు అదుపులో పెట్టుకోవాలి

- డూండీ రాకేష్

15రోజులు నుండి తాడేపల్లిలో కొంపలు మండుతున్నాయి. సీబీఐ విచారణతోనే మంటలు మొదలయ్యాయి. 200 కి.మీ విజయవంతంగా పూర్తి చేశారని టిడిపి వాణిజ్య విభాగం డూండీ రాకేష్ తెలిపారు. ఎక్కడికక్కడ నోటీసులు ఇస్తున్నారు. ఏ తప్పూ చేయకూడదని ముందుగానే నోటీసులు ఇస్తున్నారు. లోకేష్ ను ఇష్టానుసారంగా మాట్లాడారు. మైకు ఎందుకివ్వడం లేదు.? మైకు తెచ్చిన సిబ్బందిని కొట్టి లాక్కున్నారు. మమ్మల్ని కొట్టాలని ఏం రాజ్యాంగంలో ఉంది. పేర్ని పాపారాయుడు, రోజా ఏది పడితే అది మాట్లాడుతున్నారని అన్నారు.

## 'మోసగాళ్లకు మోసగాడు' జగన్: కొమ్మారెడ్డి పట్టాభిరామ్



నిన్నటివరకు ఇదేం ఖర్మ రాష్ట్రానికి అని వాపోయిన ప్రజలంతా, నేడు 'నువ్వే మాదరిద్రం జగన్' అని తలలు బాదుకుంటున్నారని, రాజధాని అమరావతే కాదనిచెప్పిన ముఖ్యమంత్రి, తిరిగి అమరావతి నిర్మాణంపేరుతో రుణాలుతీసుకొని బ్యాంకుల్ని మోసగించి, విజయ్ మాల్యా, నీరవ్ మోదీలను తలదన్ని 'మోసగాళ్లకు మోసగాడు' అయ్యాడని టీడీపీ జాతీయ అధికారప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ శనివారం మంగళగిరి పార్టీ జాతీయ కార్యాలయంలో విలేకరులతో తెలిపారు. "రాష్ట్రప్రజలంతా కొత్తగా 'మా దరిద్రం నువ్వే జగన్' అంటున్నారు. జగన్ అవినీతి దెబ్బకు విలవిల్లాడుతున్న ప్రజలంతా, ఇప్పుడు కొత్తగా అమరావతిపేరుతో జగన్ రెడ్డి చేసిన మోసాన్ని చూసి నివ్వెరపోతు, అమరావతి నిర్మాణం పేరుతో తీసుకున్న అప్పు చెల్లించాలంటూ, నిన్న ఏపీ సీఆర్డీఏ కార్యాలయంలో అధికారుల్ని బ్యాంకర్లు నిలదీశారని పత్రికల్లో వచ్చిందని, తీసుకున్న రుణానికి వడ్డీకట్టలేదని కొందరు బ్యాంకర్లు సీఆర్డీఏ కార్యాలయానికి వెళ్తే, వారికేం చెప్పాలో తెలియక సీఆర్డీఏ కమిషనర్ ముఖం చాటేసిన వైనాన్ని కూడా ప్రజలంతా గమనించారని ఆరోపించారు. ఈ వ్యవహారం వెనకున్న ఘరానా మోసగాడు జగన్ రెడ్డే. వివిధ కార్పొరేషన్లు, సంస్థల పేరుతో జగన్ రెడ్డి ఇప్పటికే ఇష్టమొచ్చినట్లు అప్పులు చేస్తున్నాడు. అప్పులు తీసుకొని అసలు, వడ్డీ ఏదీ కట్టకపోతుండటంతో బ్యాంకర్లు ఆయన ప్రభుత్వాన్ని, అధికారుల్ని నిలదీస్తున్నారు. అప్పువసూళ్లకు స్వయంగా బ్యాంకు అధికారులే ప్రభుత్వకార్యాలయాల గుమ్మం తొక్కడం రాష్ట్రానికి అవమాన మని, తలవంపులని కూడా ముఖ్యమంత్రికి అనిపించకపోవడం విచారకరమన్నారు. రాజధాని అమరావతికాదని చెప్పి, తిరిగి అమరావతి నిర్మాణం పేరుతో బ్యాంకుల్ని మోసగించి, రూ.3వేలకోట్ల అప్పులు తీసుకున్న జగన్ రెడ్డి 'మోసగాళ్లకు మోసగాడు' . 2019-20కి సంబంధించి 'సీఏజీ విడుదల చేసిన ఆర్థికనివేదికలో ముఖ్యమంత్రి అప్పులచిట్టా వివరాలున్నాయి. ఏ అప్పులు కట్టండి అని నిన్న బ్యాంకు అధికారులు సీఆర్డీఏ కార్యాలయానికి వెళ్లారో, ఆ అప్పుకి సంబంధించిన వివరాలు 'సీఏజీ' నివేదికలో ఉన్నాయి. నివేదికలోని పేజీ నెం-50లో సీఆర్డీఏ రూ.3వేల 13కోట్ల 60లక్షల రుణం తీసుకున్నట్టు ఉంది. అధికారంలోకి వచ్చాక డిసెంబర్ 2019న ఈ రాష్ట్రానికి ఇకపై మూడురాజధానులు ఉంటాయని, ఎగ్జిక్యూటివ్ కేపిటల్ ని అమరావతి నుంచి విశాఖపట్నానికి తరలిస్తున్నాని చెప్పిన జగన్ రెడ్డి, రాజధానిలో 80శాతం వరకు పూర్తైన నిర్మాణాలను కూడా నిర్లక్ష్యింగా నిలిపేశాడు.

## డిల్లీ లిక్కర్ స్కాంపై వైసీపీ నేతలు నోరు విప్పరు ఎందుకు ?

- పంచుమర్తి అనురాధ



దేశంలో ఏ స్కామ్ బయటపడ్డా అందులో ఏపీ మూలాలు బయటపడుతున్నాయని, వైసీపీ నేతలు అక్రమ సంపాదన కోసం రాష్ట్ర ప్రతిష్ట మంటగలుపుతున్నారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంచుమర్తి అనురాధ ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ దేశంలో ఏ స్కాం జరిగినా, ఎక్కడా గంజాయి పట్టుబడినా అందులో ఏపీ మూలాలున్నాయని పొరుగు రాష్ట్రాల పోలీసులు చెబుతున్నారు. వైసీపీ నేతలు డిల్లీ లిక్కర్ స్కాంలో ఇరుక్కుని డిల్లీ నడివీధుల్లో రాష్ట్ర ప్రతిష్టను మంటగలిపారు. ఈ కేసులో ఏ5 ట్రైడెంట్ లైఫ్ సైన్సెస్ కంపెనీ డైరక్టర్ గా ఉన్న పెనాక శరత్ చంద్రారెడ్డి స్వయాన వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అల్లుడు రోహిత్ రెడ్డి సోదరుడు. ఈ ట్రైడెంట్ లైఫ్ సైన్సెస్ కంపెనీ జగతి పబ్లికేషన్స్ లో రూ. 70 కోట్లు పెట్టుబడులు పెట్టినట్లు సీబీఐ తన ఛార్జిషీటులో పేర్కొంది. డిల్లీ లిక్కర్ స్కాంలో శరత్ చంద్రారెడ్డిని, వైసీపీ ఎంపీ కొడుకును అరెస్టు చేసినా ఆ పార్టీ నేతలు ఎందుకు నోరు మెదపటం లేదు? వైసీపీ నేతల మౌనానికి అర్థం ఏంటి? ప్రతిదానికి ప్రతిపక్షాలపై నోరు పారేసుకునే రోజా డిల్లీ లిక్కర్ స్కాంపై ఎందుకు నోరు మెదపటం లేదని ఆమె ప్రశ్నించారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

- మన్నవ మోహన కృష్ణకు అధినేత చంద్రబాబు సూచన



వైసీపీ పాలనలో రాష్ట్రం అంధకారంలో నెట్టబడిందని, అన్ని వ్యవస్థలను వైసీపీ ప్రభుత్వం సర్వ నాశనం చేసిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నాయకులు మన్నవ మోహన కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో అధినేత చంద్రబాబునాయుడును మోహన కృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి పార్టీ బలోపేతంపై చర్చించారు. గుంటూరు నగరంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ సంస్థాగత నిర్మాణం తదితర అంశాలపై అధినేత చంద్రబాబు దృష్టికి తీసుకొచ్చారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



కాంగ్రెస్ పార్టీ తన పాలనా కాలంలో దేశఅభివృద్ధిని నాశనం చేసింది. ఈ రోజు తామే రాజ్యాంగ పరిరక్షకులమంటూ పాదయాత్రలు చేస్తున్నారు. పార్లమెంట్‌లో గలభా సృష్టించి సభ కార్యక్రమాలను అడ్డుకుంటున్నారు.

- నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి

# ఆహార భద్రతకు బియ్యం మూలస్తంభం
## ఎస్ఆర్ఆర్ఐ మీట్‌లో రాష్ట్రపతి ముర్ము




రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఒడిశా గిరిజన సంఘాలను ప్రశంసించారు. భారతదేశం ఇప్పుడు ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్న బియ్యం వినియోగదారు, ఎగుమతిదారుగా ఉందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. అయితే గతంలో పరిస్థితి భిన్నంగా ఉందని, బెంగాల్ కరువు తర్వాత భారతదేశం స్వాతంత్ర్యం సాధించడానికి ముందు ఎన్ఆర్ఆర్ఐ స్థాపితమైందని ఆమె చెప్పారు. ఒడిశా పర్యటనలో భాగంగా రెండో రోజు శనివారం లింగరాజ్ ఆలయంలో ఆమె పూజలు చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శనివారం కటక్‌లోని ఐసిఎఆర్-నేషనల్ రైస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్ఆర్ఆర్ఐ)లో జరిగిన రెండో రైస్ కాంగ్రెస్‌లో ప్రసంగించారు. ఆల్మా మేటర్ రమాదేవి వద్ద తన బాల్యం గురుచేసకుని భావోద్వేగానికి లోనయ్యారు. మన వారసత్వం, సంస్కృతిలో బియ్యం ప్రముఖంగా ఉన్నాయని, వేదాలు, అనేక పురాతన సాహిత్యాలు ఈ ధాన్యం, దాని రకాలను సూచించాయని ఆమె చెప్పారు. దేశంలోని వివిధ ఆచారాలు కూడా అన్నం లేకుండా అసంపూర్తిగా ఉంటాయని, బిడ్డకు ఇచ్చే మొదటి ఘనమైన ఆహార ధాన్యం సాధారణంగా బియ్యంతో చేసినదేనని ఆమె చెప్పారు. ప్రతి ప్రాంతం దాని సొంత ప్రత్యేక రుచితో ప్రత్యేకమైన బియ్యం ధాన్యాన్ని కలిగి ఉంటుందని, నీటిపారుదల సౌకర్యాలు విస్తరించినందున, ఇప్పుడు కొత్త ప్రదేశాల్లో వరిని పండిస్తున్నారని, కొత్త వినియోగదారులను కనుగొన్నారని ఆమె అన్నారు. వాతావరణ మార్పుల కారణంగా కరువు, వరదలు, తుఫానును ఎదుర్కొంటున్న అనేక ప్రాంతాలు ప్రపంచంలో ఉన్నాయని, అందువల్ల వరి సాగు మరింత హాని కలిగిస్తుందని పేర్కొన్నారు. సంప్రదాయ రకాలు సమస్యలు, సవాళ్లను ఎదుర్కొంటున్న ప్రదేశాలున్నాయని ఏదేమైనప్పటికీ, ఒడిశాలోని గిరిజన సంఘాలకు చెందిన సంప్రదాయ వరి సాగుదారులు వరి ప్రత్యేకమైన జన్యు వనరులను యుగయుగాలుగా పరిరక్షించడంలో సహాయపడ్డారని ఆమె ప్రశంసించారు. కోరాపుట్‌కు చెందిన కమలా పూజారి ఆదర్శప్రాయమైన పనిని ప్రశంసిస్తూ, వరి సహా అంతరించిపోతున్న 100 రకాల పంటలను సేకరించి సంరక్షిస్తున్నారని, ఆమె స్ఫూర్తిదాయకమైన చొరవకు పద్మశ్రీ అవార్డు లభించిందని అన్నారు.

## ఉత్తరాఖండ్ ముస్సోరి పర్వతశ్రేణిలో యువగళం పాదయాత్ర పోస్టర్



రాష్ట్ర భవిష్యత్తు కోసం నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని నగరి నియోజకవర్గం పుత్తూరుకు చెందిన ఐటీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గాలి గోపీనాథ్ ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని యువత భవిష్యత్తు కాపాడేందుకు, వైకాపా ప్రభుత్వ అరాచకాలు ప్రజలకు చాటేందుకు గాను నారా లోకేష్ 400రోజులు, 4వేల కిలోమీటర్లు నడుస్తున్నారని, ఆయనకు వస్తున్న ఆదరణను తట్టుకోలేక వైకాపా ప్రభుత్వం ఆటంకాలు సృష్టిస్తోందని. ఆయన పాదయాత్ర విజయవంతం కావాలని ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ముస్సోరి పర్వతశ్రేణిలో యువగళం పాదయాత్ర పోస్టర్‌ను ప్రదర్శించారు. నగరి నియోజకవర్గంలోని పుత్తూరు పరిధిలో సోమవారం జరగనున్న పాదయాత్ర విజయవంతం కావాలని కోరారు.

## 50 లక్షలకుపైగా విలువచేసే విదేశీ వస్తువుల స్వాధీనం

ఇండిగో విమానంలో దుబాయ్ నుంచి వచ్చిన ప్రయాణికుడి నుంచి రూ.47,67,198 విలువైన బంగారం, రూ.4,25,000 విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులను తమిళనాడులోని తిరుచ్చి విమానాశ్రయంలో కస్టమ్స్ విభాగం అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బంగారం, ఎలక్ట్రానిక్ వస్తువులు సహా మొత్తం వస్తువుల విలువ సుమారు రూ.51,92,198. స్వాధీనం చేసుకున్న 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 839 గ్రాముల బంగారు వస్తువులలో, ప్రయాణికుడి పురీషనాళంలో దాచిన 745 గ్రాముల పేస్ట్ లాంటి పదార్థం నుంచి 24 కే స్వచ్ఛత కలిగిన 659 గ్రాములు స్వాధీనం చేసుకున్నారు. మిగిలినవి చెక్-ఇన్ సామాన్లలో లభించాయి. కాగా, జనవరి 29న, తిరుచ్చి అంతర్జాతీయ విమానాశ్రయంలో కస్టమ్స్ విభాగం అధికారులు ఒక ప్రయాణికుడి లోదుస్తులలో దాచిన 10,000 డాలర్ల విదేశీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు.

# నేడు ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్‌వే మొదటి సెక్షన్ ప్రారంభం



ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్‌వేలోని 246 కిలోమీటర్ల ఢిల్లీ-దౌసా-లాల్‌సోట్ సెక్షన్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం ప్రారంభించనున్నారు. కొత్త స్ట్రెచ్‌తో దేశ రాజధాని నుంచి జైపూర్‌కు ప్రయాణ సమయాన్ని ఐదు గంటల నుంచి మూడు గంటలకు తగ్గించారు. 12,150 కోట్ల కంటే ఎక్కువ వ్యయంతో దీన్ని అభివృద్ధి చేశారు ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్‌వేలో మొదట పూర్తిచేసిన ఈ విభాగం మొత్తం ప్రాంతం ఆర్థిక అభివృద్ధికి పెద్ద ప్రోత్సాహాన్ని అందిస్తుంది అని ప్రధాన మంత్రి కార్యాలయం తెలిపింది. దౌసా నుంచి 18,100 కోట్ల కంటే ఎక్కువ విలువైన రోడ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. బెంగళూరులోని యెలహంకలోని ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో ఏరో ఇండియా 2023, 14వ ఎడిషన్‌ను ప్రారంభించేందుకు సోమవారం కర్ణాటకను సందర్శించనున్నారు. ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్ వే 1,386 కి.మీ పొడవుతో భారతదేశంలోనే అతి పొడవైనది. ఢిల్లీ-ముంబై మధ్య ప్రయాణ దూరం 12 శాతం తగ్గుతుందని, 1,424 కి.మీ నుంచి 1,242 కి.మీకి, ప్రయాణ సమయం 50 శాతం తగ్గుతుందని, ప్రస్తుత 24 గంటల నుంచి 12 గంటలకు తగ్గుతుందని పేర్కొంది.

## ఢిల్లీ ఎక్సైజ్ కేసు: మాగుంట కుమారుడు అరెస్టు

ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో అక్రమాలకు పాల్పడిన మనీలాండరింగ్ విచారణకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ఒంగోలుకు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి కుమారుడు రాఘవ్ మాగుంటను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్ట్ చేసినట్లు అధికారులు శనివారం తెలిపారు. శుక్రవారం సాయంత్రం మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద రాఘవ్ మాగుంటను అదుపులోకి తీసుకున్నట్లు వారు తెలిపారు. అతన్ని స్థానిక కోర్టు ముందు హాజరుపరచనున్నారు. అక్కడ ఫెడరల్ ప్రోబ్ ఏజెన్సీ అతని కస్టడీని కోరుతుంది. ఈ కేసులో ఈడీకి ఇది తొమ్మిదో అరెస్ట్ కాగా, ఈ వారంలో ఇది మూడోది. పంజాబ్ మాజీ ఎమ్మెల్యే దీప్ మల్హోత్రా కుమారుడు గౌతమ్ మల్హోత్రా, చారియట్ ప్రొడక్షన్స్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ అనే అడ్వర్టైజింగ్ కంపెనీ డైరెక్టర్ రాజేష్ జోషిని ఈవారం ప్రారంభంలో ఈడీ అరెస్టు చేసింది. ఇప్పుడు రద్దు చేసిన ఢిల్లీ ఎక్సైజ్ పాలసీలో భాగంగా మద్యం చిల్లర వ్యాపారులు, హోల్‌సేలర్లు, తయారీదారుల 'సౌత్ గ్రూప్' అనే కార్టెల్ సృష్టించారని, ఎంపీ, ఆయన కుమారుడు ఇందులో భాగమని ఏజెన్సీ ఆరోపించింది. ఈ కేసులో ఇడి ఇప్పటి వరకు రెండు ఛార్జ్ షీట్లు లేదా ప్రాసిక్యూషన్ ఫిర్యాదులను దాఖలు చేసింది. ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియాతో పాటు ప్రభుత్వంలోని ఇతర ఎక్సైజ్ అధికారులను సీబీఐ, ఈడీ ఫిర్యాదుల్లో నిందితులుగా పేర్కొన్నారు.

## ఎయిర్ ఏసియాకు 20 లక్షల జరిమానా

ఎయిర్ ఏసియా (ఇండియా) సంస్థకు డీజీసీఏ 20 లక్షల రూపాయలు జరిమానా విధించింది. పైలట్ ప్రొఫిషియెన్సీ చెక్/ఇన్‌స్ట్రుమెంట్ రేటింగ్ చెక్ (ఇది ఇంటర్నేషనల్ సివిల్ ఏవియేషన్) సమయంలో ఎయిర్‌లైన్ పైలట్లు కొన్ని తప్పనిసరి వ్యాయామాలు చేయనందుకు ఈ జరిమానా విధించారు.

## సూరత్‌లో భూప్రకంపనలు

గుజరాత్‌లోని సూరత్ జిల్లాలో శనివారం తెల్లవారుజామున 3.8 తీవ్రతతో భూకంపం నమోదైందని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సిస్మోలాజికల్ రీసెర్చ్ (ఐఎస్ఆర్) అధికారి తెలిపారు. సూరత్‌కు పశ్చిమ నైరుతి (డబ్ల్యూఎస్‌డబ్ల్యూ) దూరంలో 27 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం 12:52 గంటలకు నమోదైందని ఆయన చెప్పారు. "ఇది 5.2 కిలోమీటర్ల పరిధిలో నమోదైంది. భూకంప కేంద్రం జిల్లాలోని హజీరాకు అరేబియా సముద్రంలో ఉంది. ఈ ప్రకంపనల వల్ల ఆస్తి లేదా ప్రాణ నష్టం జరగలేదు" అని జిల్లా విపత్తు నిర్వహణ అధికారి తెలిపారు.



అగ్రరాజ్యం అమెరికా గగనతలంలో మరోసారి అనుమానాస్పద వస్తువు కదలికలు కలకలం సృష్టించాయి. అలస్కా ఉత్తర తీరంలో 40వేల అడుగుల ఎత్తులో పేలోడ్లతో ఉన్న ఓ వస్తువు ప్రయాణిస్తున్నట్లు గుర్తించిన అధికారులు.. వెంటనే యుద్ధవిమానంతో దాన్ని కూల్చేశారు. ఈ మేరకు శ్వేతసౌధం అధికారికంగా వెల్లడించింది.

# 23వేలు దాటిన మృతుల సంఖ్య!



తుర్కియే, సిరియా దేశాల్లో సోమవారం తెల్లవారుజామున సంభవించిన భారీ భూకంపం ధాటికి మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. పేకమేడల్లా కూలిన భవనాల శిథిలాలను తొలగిస్తున్న కొద్దీ మృతదేహాలు బయటపడుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం ప్రస్తుతం భూకంప మృతుల సంఖ్య 23వేలు దాటినట్లు స్థానిక మీడియా వర్గాలు వెల్లడించాయి. ఒక్క తుర్కియేలోనే 20,318 మంది మృతి చెందగా.. సిరియాలో 3,513 మంది ప్రాణాలు కోల్పోయారు. రెండు దేశాల్లో కలిపి మొత్తం 23,831 మంది మృత్యువాతపడ్డారు. ఇక భూకంపం ధాటికి 80 వేల మందికిపైగా ప్రజలు తీవ్రంగా గాయపడ్డట్లు అధికారులు వెల్లడించారు. భూకంప ప్రభావిత ప్రాంతాల్లో గత ఐదు రోజులుగా సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. శిథిలాలను తొలగిస్తున్న కొద్దీ మృతదేహాలు బయటపడుతున్నాయి. గడ్డకట్టే చలిలోనూ సహాయక బృందాలు నిరంతరాయంగా శ్రమిస్తున్నారు. ఇందుకోసం 1,10,000 మంది రెస్క్యూ సిబ్బంది పని చేస్తున్నారని, 5,500 వాహనాలు, క్రేన్లు, బుల్డోజర్లతో శిథిలాలు తొలగిస్తున్నట్లు తుర్కియే అధికారులు చెప్తున్నారు. అయితే, తమ వారిని కాపాడుకునేందుకు ప్రజలు కూడా బృందాలుగా ఏర్పడి శిథిలాలను తొలగిస్తున్నారు. శిథిలాల కింద చిక్కుకున్న వారు తమని కాపాడాలని చేస్తున్న ఆక్రందనలు విని భరించలేకపోతున్న ప్రజలు వారిని కాపాడేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తున్నారు. భూకంపం ధాటికి కకావికలమైన తుర్కియే, సిరియాల్లో ఎటు చూసినా హృదయ విదారక దృశ్యాలే దర్శనమిస్తున్నాయి. అయిన వాళ్లను కోల్పోయిన వారి ఆక్రందనలతో ఆ ప్రాంతాలు మార్మోగుతున్నాయి. కొన్ని దృశ్యాలైతే హృదయాలను ద్రవింపజేస్తున్నాయి. ఎంతో మంది చిన్నారులు అనాథలుగా మిగిలిపోయారు. కొందరైతే పుట్టుకతోనే కుటుంబాన్ని కోల్పోతున్నారు.

## క్షిపణులు, డ్రోన్లతో రష్యా దాడులు

కీవ్, ఉక్రెయిన్: వ్యూహాత్మక బాంబర్లు, క్రూయిజ్ క్షిపణులు, కిల్లర్ డ్రోన్లతో శుక్రవారం ఉక్రెయిన్ లక్ష్యాలపై రష్యా దాడులు చేసింది. ఉపయోగించింది, రష్యా దళాలు గురువారం అర్ధరాత్రి నుంచి 71 క్రూయిజ్ క్షిపణులు, 35 ఎస్-300 క్షిపణులు, ఏడు షాహెద్ డ్రోన్లను ప్రయోగించాయని ఉక్రెయిన్ మిలిటరీ చీఫ్ జనరల్ వాలెరి జలుజ్నీ చెప్పారు. ఉక్రెయిన్ దళాలు 61 క్రూయిజ్ క్షిపణులు, ఐదు డ్రోన్లను కూల్చివేసినట్లు ఆయన తెలిపారు. ఉక్రెయిన్ పారిశ్రామిక తూర్పు వైపు క్రెమ్లిన్ భూ బలగాలు దృష్టి సారించాయి, ముఖ్యంగా లుహాన్స్క్, డొనెట్స్క్ ప్రావిన్స్‌లు పారిశ్రామిక డాన్‌బాస్ ప్రాంతాలపై దృష్టిపెట్టాయి. ఇక్కడ పోరాటం చాలా తీవ్రంగా ఉందని ఉక్రెయిన్ మిలిటరీ తెలిపింది. మాస్కో మద్దతు ఉన్న వేర్పాటువాదులు 2014 నుంచి ఉక్రెయిన్ దళాలతో పోరాడుతున్నారు.

## బెయిలౌట్‌పై ఐఎంఎఫ్, పాక్ చర్చలు విఫలం

వాషింగ్టన్/ఇస్లామాబాద్: నగదు కొరతతో సతమతమవుతున్న రుణాలపై బెయిలౌట్ కల్పించేందుకు ఐఎంఎఫ్‌తో పాకిస్థాన్ చర్చలు విఫలమయ్యాయి. 1.1 బిలియన్ డాలర్ల మేరకు బెయిలౌట్ కోసం ఈ చర్చలు జరిగాయి. దీనిపై మరో పదిరోజుల్లో మళ్లీ సమావేశం కావాలని పాక్, ఐఎంఎఫ్ నిర్ణయించాయి. విదేశీ మారకద్రవ్యం మూడు బిలియన్ల డాలర్ల దిగువకు పడిపోయిన పాకిస్థాన్, ఆర్థిక పతనాన్ని నివారించడానికి అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) నుంచి ఆర్థిక సహాయం, బెయిలౌట్ ప్యాకేజీ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తోంది.

## రష్యా ఉత్పత్తి కోతతో చమురు ధరలపై ఆజ్యం

మాస్కో: ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో రష్యా వైఖరి కారణంగా ఇప్పటికే మార్కెట్లో చమురు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. రష్యా మార్చిలో రోజుకు ఐదు లక్షల బ్యారెళ్ల చమురు ఉత్పత్తిని తగ్గించనున్నామని రష్యా ఉప ప్రధాని అలెగ్జాండర్ నోవాక్ శుక్రవారం ప్రకటించడంతో చమురుధరలు మరింత భగ్గుమనే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఈ ప్రకటన మాస్కో ముడి చమురు ఉత్పత్తులపై వరుసగా డిసెంబర్, ఫిబ్రవరిలో అమలు చేయబడిన పాశ్చాత్య నిషేధాలను అనుసరిస్తుంది. ప్రకటించిన ఉత్పత్తి క్షీణత రష్యా తాజా ముడి చమురు ఉత్పత్తిలో దాదాపు ఐదు శాతం ఉంటుంది, పారిస్‌కు చెందిన వాచ్‌డాగ్ ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ డిసెంబరులో రోజుకు 9.77 మిలియన్ బ్యారెల్స్‌కు తగ్గిందని అంచనా వేసింది. ఏప్రిల్ డెలివరీ కోసం బ్రెంట్ కాంట్రాక్ట్ 2.24 శాతం పెరిగి బ్యారెల్ 86.39 డాలర్ల వద్ద స్థిరపడింది, వారానికి ఎనిమిది శాతం కంటే ఎక్కువ పెరిగింది.

## భారత్ ప్రయత్నమేదైనా మద్దతు

– యుద్ధ నివారణపై అమెరికా

వాషింగ్టన్: ఉక్రెయిన్‌లో యుద్ధానికి ముగింపుపలికించే ఏ ప్రయత్నాన్నయినా జో బైడెన్ పరిపాలన స్వాగతిస్తుందని అమెరికా శుక్రవారం తెలిపింది. యుద్ధాన్ని ఆపడానికి ప్రధాని నరేంద్ర మోదీ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను ఒప్పించగలరా అని అడిగినప్పుడు జాతీయ భద్రతా మండలి (ఎన్ఎస్‌సి) ప్రతినిధి జాన్ కిర్బీ పై విధంగా అన్నారు. ఇరువైపులా శత్రుత్వాలను తక్షణమే నిలిపివేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేపట్టే ఏ ప్రయత్నాన్నైనా అమెరికా స్వాగతిస్తామని కిర్బీ చెప్పారు. “యుద్ధాన్ని ఆపడానికి పుతిన్‌కు ఇంకా సమయముందని భావిస్తున్నాను. మోదీ ఏ ప్రయత్నాలు చేసినా స్వాగతిస్తామని ఆమె తెలిపారు. సమర్‌కండ్‌లో షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీఓ) నాయకత్వ శిఖరాగ్ర సదస్సు సందర్భంగా వ్లాదిమిర్ పుతిన్‌కు మధ్య జరిగిన ద్వైపాక్షిక సంభాషణ సందర్భంగా నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యల్ని ఉక్రెయిన్, దాని పాశ్చాత్య మిత్రదేశాలు ప్రశంసించాయి. “నేటి యుగం యుద్ధం కాదు. నేను మీతో కాల్‌లో మాట్లాడాను. శాంతిమార్గంలో మనం ఎలా పురోగమించవచ్చనే దాని గురించి మాట్లాడే అవకాశం ఈ రోజు మనకు లభిస్తుం”దని పుతిన్‌కు ప్రధాని మోదీ చెప్పారు. 2022లో ఇండోనేషియాలోని నుసా దువాలో జరిగిన జి-20 సమ్మిట్ తర్వాత విడుదల చేసిన ఉమ్మడి ప్రకటనలో కూడా ఈ పదబంధాన్నే కూడి ఉంది. ఉక్రెయిన్‌లో శత్రుత్వాలను అంతం చేయడానికి ఇంకా సమయం ఉందని, అక్కడ యుద్ధాన్ని నిలిపివేసే సామర్థ్యం రష్యా అధ్యక్షుడు పుతిన్‌కుందని కిర్బీ అన్నారు. ఉక్రెయిన్ పవర్ గ్రిడ్‌లపై రష్యా చేసిన దాడులకు విమర్శిస్తూ, ఉక్రెయిన్ ప్రజలు ప్రస్తుతం అనుభవిస్తున్న క్లేశాలకు పుతిన్ ఏకైక బాధ్యులని, ఉక్రెయిన్‌పై క్రూయిజ్ క్షిపణులు ప్రయోగిస్తూ ఆ దేశంలోని కీలక ప్రాంతాలను, మౌలిక లక్ష్యాలను ధ్వంసం చేయిస్తున్నారని పుతిన్‌పై ఆమె ధ్వజమెత్తారు.

## భారత్‌తో విస్తృత సంబంధాలపై దృష్టి: అమెరికా

వాషింగ్టన్: అమెరికా-ఇండియా ద్వైపాక్షిక సంబంధాలను, ముఖ్యంగా రక్షణ, ఆర్థిక రంగాలు, ఉగ్రవాద నిరోధక ప్రయత్నాల్లో విస్తరించడం, వ్యూహాత్మక ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భారత్ ఉనికిని పెంపొందించడంపై కొత్తగా ఏర్పాటైన హౌస్ ఫారిన్ రిలేషన్స్ కమిటీ దృష్టి సారించింది. రిపబ్లికన్ కాంగ్రెస్ సభ్యుడు మైఖేల్ మెక్‌కాల్ అధ్యక్షతన, కమిటీ 118వ కాంగ్రెస్ సమావేశంలో భారత్‌తో సంబంధాల ప్రాధాన్యం, పర్యవేక్షణ ప్రాంతాన్ని నిర్వచించడానికి తీర్మానాన్ని ఆమోదించింది.

## లస్కాలో అజ్ఞాత వస్తువును కూల్చేసిన అమెరికా

వాషింగ్టన్: అధ్యక్షుడు జో బైడెన్ ఆదేశాల మేరకు అమెరికా మిలిటరీ ఫైటర్ జెట్ శుక్రవారం అలాస్కాలోని ఉత్తర ఉత్తర తీరంలో ఎగురుతూ కనిపించిన గుర్తు తెలియని మానవరహిత వస్తువును కూల్చివేసినట్లు వైట్ హౌస్ అధికారులు తెలిపారు. వైట్ హౌస్ జాతీయ భద్రతా మండలి ప్రతినిధి జాన్ కిర్బీ మాట్లాడుతూ వస్తువు దాదాపు 40,000 అడుగుల (13,000 మీటర్లు) ఎత్తులో ఎగురుతున్న అజ్ఞాత వస్తువు కనిపించిందని, పౌర విమానాల భద్రతకు ముప్పు కలిగే పరిస్థితులు ఏర్పడడంతో దాన్ని కూల్చేశామని చెప్పారు. కాగా కూల్చివేత విజయవంతమైందని బైడెన్ ప్రకటించారు. వాణిజ్య విమానాలు, ప్రైవేట్ జెట్లు 45,000 అడుగుల (13,700 మీటర్లు) ఎత్తు వరకు ప్రయాణించగలవు. కిర్బీ ఈ వస్తువును దాదాపు చిన్న కారు పరిమాణంగా అభివర్ణించారు. గతవారం కరోలినా తీరంలో అమెరికా కూల్చేసిన చైనా స్పై బెలూన్ కంటే చిన్నపరిమాణంలోనే ఈ అజ్ఞాత వస్తువు ఉన్నది.

## టర్కీకి మరో హెచ్చరిక

అంకారా: పెను భూకంపం నుంచి ఇంకా తేరుకోని టర్కీకి మరో భూకంప ప్రమాదమందనే హెచ్చరికలు వణికిస్తున్నాయి. టర్కీలో త్వరలో మరో 7 తీవ్రతతో భూకంపం వచ్చే అవకాశం ఉందని భూకంప శాస్త్రవేత్త డోగన్ పెరిన్సెక్ హెచ్చరించారు. దేశం, పొరుగున ఉన్న సిరియా 7.8 తీవ్రతతో వణుకుతున్న కొద్ది రోజులకే ఈ హెచ్చరిక వచ్చింది, గత సోమవారం నాటి భూకంపంలో మరణించిన వారి సంఖ్య 21 వేలకు చేరింది. రష్యా ప్రభుత్వ యాజమాన్యంలోని వార్తా సంస్థ ఆర్ఐఏ న్యూస్ పెరిన్సెక్‌ను ఉటంకిస్తూ, త్వరలో పశ్చిమ టర్కీలో ఓడరేవు నగరం కనక్కలే చుట్టూ రిచర్ స్కేల్‌పై 7 తీవ్రతతో భూకంపం సంభవించవచ్చని పేర్కొంది. మర్మారా సముద్రంలో తాను చేసిన పరిశీలనల ఆధారంగా ఈ అంచనాకు వచ్చినట్లు చెప్పారు. పెరిన్సెక్ మాట్లాడుతూ కనక్కలేలో ప్రతి 250 సంవత్సరాలకు ఒకసారి భూకంపాలు సంభవిస్తాయని, చివరిది 287 సంవత్సరాల క్రితం సంభవించిందని తెలిపారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

వీకెండ్స్‌లో ట్రావెల్ ప్లాన్ పెట్టుకోకూడదు. వీకెండ్స్‌లో ఎక్కువ మంది టూర్లకు వెళుతుంటారు. కాబట్టి ఆ సమయంలో విమాన ఛార్జీలు, హెూటల్ రూమ్ ఛార్జీలు ఎక్కువగా ఉంటాయి. మంగళవారం నుంచి గురువారం మధ్యలో అయితే మంచిది.



# అల్ హుతైబ్

# టూరిస్ట్‌ల ఫేవరేట్ స్పాట్



ఈ భూమ్మీద ఒక్కో చోట ఒక్కో వాతావరణం కనిపిస్తుంది. కొన్ని చోట్ల ఎండలు మండిపోతే.. మరికొన్ని చోట్ల మంచు కప్పేస్తుంది. కొన్ని ప్రాంతాల్లో చలి వణికిస్తే.. మరికొన్ని ప్రాంతాల్లో నెలల తరబడి వర్షాలు కురుస్తూనే ఉంటాయి. ఇలా ఒక్కో చోట ఒక్కో వాతావరణ పరిస్థితి ఉంటుంది. కానీ అస్సలు వర్షాలే కురవని ఒక గ్రామం భూమి మీద ఉందన్న విషయం తెలుసా.. అవునండీ యెమెన్ దేశంలో ఉన్న ఒక గ్రామంలో సంవత్సరం మొత్తంలో ఒక్కసారి కూడా వర్షం పడదు.

## వర్షం ఎందుకు పడదంటే..

యెమెన్ రాజధాని సనాకు పశ్చిమ దిశలో అల్ హుతైబ్ అనే గ్రామం ఉంది. ఇది భూ ఉపరితలానికి 3200 కిలోమీటర్ల ఎత్తులో ఉంటుంది. ఇది మేఘాలు ఉండే ప్రాంతానికంటే కూడా ఎత్తు అన్నమాట. అంటే.. ఈ గ్రామంలో మేఘాలు మన కాళ్ల కింద ఉంటాయి. వీటిని ఈజీగా చేతులతో తాకొచ్చు. మేఘాల కన్నా ఎత్తులో ఈ గ్రామం ఉంది కాబట్టే ఇక్కడ ఎప్పుడూ వర్షం కురవదు. వర్షాలు పడకపోవడం ఒక్కటే కాదు అల్ హుతైబ్ గ్రామంలో వాతావరణం పూర్తిగా డిఫరెంట్‌గానే ఉంటుంది. ఉదయం సూర్యుడు ఉదయించేంత వరకు ఈ గ్రామాన్ని చలి కప్పేస్తుంది. సూర్యుడు ఉదయించగానే ఎండలు మండిపోతాయి. మళ్లీ సూర్యుడు అస్తమించగానే ఉష్ణోగ్రతలు మళ్లీ పడిపోతాయి.

## ఇక్కడి ప్రజలు ముంబై నుంచి వెళ్లినవాళ్లే..

అల్ హుతైబ్ గ్రామంలో అల్ బోహ్రా ( అల్ ముఖర్మ ) తెగలకు చెందిన ప్రజలు ఎక్కువగా ఉంటారు. వీరిని యెమెన్ కమ్యూనిటీస్‌గా పిలుస్తారు. ఇక్కడ మరో ఆశ్చర్యకరమైన విషయమేంటంటే.. వీళ్లు మన ముంబై నుంచి వెళ్లినవాళ్లే. ముంబైకి చెందిన మహమ్మద్ బుర్హానుద్దీన్ నేతృత్వంలోని ఇస్మాయిలీ విభాగం నుంచి వచ్చి అల్ హుతైబ్‌లో స్థిరపడ్డారు.

## టూరిస్ట్‌ల ఫేవరేట్ స్పాట్

మేఘాల కంటే ఎత్తులో ఉండటంతో ఈ వింతైన గ్రామం పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది. మేఘాలపై నిలబడి వర్షం భూమి మీద పడే సుందర దృశ్యాన్ని చూసేందుకు అల్ హుతైబ్ గ్రామానికి ఏటా వేలాది మంది టూరిస్టులు వస్తుంటారు. కొండపై నుంచి కిందకు వెళ్తూ వర్షాన్ని తాకుతూ ఎంజాయ్ చేస్తుంటారు.

కళలు



## భరతముని రచించిన శాస్త్రమే 'భరతనాట్యం'

భరతనాట్యం అనేది తమిళనాడులో బహుళ ప్రాచుర్యం పొందిన నృత్యం. భరతముని రచించిన నాట్యశాస్త్రం కాబట్టి దీన్ని భరతనాట్యం అంటారు. 'భ' అంటే భావం. 'ర' అంటే రాగం. 'త' అంటే తాళం. ఈ మూడింటి సమన్వయమే భరతనాట్యం. దీనిని అలరింపు, వర్ణం, పదం, తిల్లాన వంటి అంశాలతో దేవాలయంలో ఎక్కువగా ప్రదర్శించేవారు. జయదేవుని అష్టపదులు, క్షేత్రయ్య పదాలు, క్రుతులు, కీర్తనలు, జావళీలు, తిల్లానాలు భరతనాట్య అభినయంలో తలమానికలు. భరతనాట్యంలో ప్రసిద్ధి చెందిన కళాకారులు రుక్మిణీ అరందేల్, బాలసరస్వతి, వైజయంతీమాల. యామినీ క్రిష్ణమూర్తి, మ్రుణాళిని సారాబయి, పద్మా సుబ్రహ్మణ్యం, కమలా లక్ష్మణ్ మొదలైన వారందరూ భరతనాట్యంతో అందరిని అలరించారు.



## కొండపల్లి బొమ్మ.. జ్ఞాపకాల కొమ్మ

కొండపల్లి బొమ్మలు పర్యావరణ అనుకూలమైనవి మరియు భిన్నంగా ఉంటాయి. 'తెల్ల పోనికి' అని పిలువబడే సాఫ్ట్‌వుడ్‌తో తయారు చేయబడిన కొండపల్లి బొమ్మలు వాటి సృష్టిలో రంపపు పొట్టు, చింతపండు గింజల పొడి, ఎనామిల్ చిగుళ్ళు మరియు వాటర్ కలర్‌ను ఉపయోగిస్తారు. చెక్క నుండి బొమ్మను చెక్కినప్పుడు, అది చింతపండు, చెక్క మరియు రంపపు పొట్టుతో చేసిన పేస్ట్‌తో మరింత ఆకృతిలో ఉంటుంది. మొత్తం ప్రక్రియ తర్వాత, బొమ్మపై 'సుద్ద' (తెల్లని సున్నం) పూయాలి మరియు ఆ తర్వాత, అది ఆరబెట్టడానికి ఒకటి లేదా రెండు రోజులు పడుతుంది. బొమ్మల తయారీకి కలప మొదట ఆరిపోవడానికి కనీసం 2 నెలలు పడుతుందట. ఇది అంత ఈజీ కాదు. వాతావరణం అనుకూలించాలి. పొడి వాతావరణం కూడా కావాలి. తర్వాత సొంతంగా బొమ్మలు డిజైన్ చేసి చేతితో తయారు చేసి, వైట్‌వాషింగ్, పాలిషింగ్ చేసి పెయింటర్లకు అందజేస్తారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# చిత్రం



థ్యాంక్యూ సర్. మీరు మా చిత్రాన్ని చూసినందుకు చాలా ఆనందంగా ఉంది. మీరిచ్చిన ప్రశంసకు ఇప్పుడే కుర్చీలో నుంచి లేచి డ్యాన్స్ చేయాలనిపిస్తోంది. 'ది ఫేబుల్‌మ్యాన్స్' మీ గత చిత్రాలన్నింటికీ భిన్నంగా ఉంటుంది. – రాజమౌళి (స్పీల్‌బర్గ్‌కు కృతజ్ఞతలు చెబుతూ..)



## 11

మహేష్‌బాబు కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో చిత్రం ఆగస్టు 11న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## ఇలాంటి వార్తలు ఎవరు సృష్టిస్తున్నారో అర్థం కావడం లేదు

నటి రష్మిక గురించి ఎన్నో సందర్భాల్లో వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఆమె ఆస్తుల గురించి ఓ వార్త నెట్టింట వైరల్‌గా మారింది. జయాపజయాలతో సంబంధం లేకుండా కెరీర్‌లో దూసుకెళ్తున్నారు. 'పుష్ప' సక్సెస్ తర్వాత ఈ భామ బాలీవుడ్‌లో వరుస ప్రాజెక్ట్‌లు ఓకే చేశారు. ఈ క్రమంలోనే ఆమె ముంబయిలో ఓ ఇంటిని కొనుగోలు చేసినట్లు గతంలో వార్తలు వచ్చాయి. ఇదిలా ఉండగా, తాజాగా రష్మిక గురించి ఓ ఆసక్తికరమైన ట్వీట్ నెట్టింట వైరల్‌గా మారింది. ఐదేళ్లల్లో రష్మిక.. కూర్గ్, ముంబయి, హైదరాబాద్, గోవా, బెంగళూరు నగరాల్లో ఐదు విలాసవంతమైన ఇళ్లను ఆమె కొన్నట్లు ఆ ట్వీట్ సారాంశం. ఈ ట్వీట్‌పై రష్మిక తాజాగా స్పందించారు. అవన్నీ అవాస్తవాలేనని అన్నారు. ఇలాంటి వార్తలు ఎవరు సృష్టిస్తున్నారో తనకి అర్థం కావడం లేదని, అవన్నీ నిజమైతే బాగుండు అని పేర్కొన్నారు.



## రాజమౌళి టేకింగ్‌పై స్పీల్‌బర్గ్ ప్రశంసలు: జక్కన్న ఆనందం..!

హాలీవుడ్ దర్శక దిగ్గజం స్టీవెన్ స్పీల్‌బర్గ్ రాజమౌళిపై ప్రశంసలు కురిపించాడు. 'ఆర్ఆర్ఆర్' మూవీ అవుట్ స్టాండింగ్ అంటూ చిత్రయూనిట్‌ను మెచ్చుకున్నాడు. కాగా స్పీల్‌బర్గ్ దర్శకత్వం వహించిన ది ఫేబుల్ మ్యాన్ ఇండియాలో శుక్రవారం విడుదలైంది. స్పీల్‌బర్గ్, రాజమౌళి ఒకరినొకరు పలకరించుకున్న తర్వాత సినీ జీవితం, వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడుకున్నారు. ఆర్ఆర్ఆర్ సినిమా తనను బాగా ఆకట్టుకుందని, సినిమా చూస్తున్నంతసేపు తన కళ్లను నమ్మలేకపోయానని స్పీల్‌బర్గ్ అన్నారు. అంతేకాకుండా రాజమౌళి టేకింగ్, విజన్ అత్యద్భుతం అంటూ ప్రశంసలు కురిపించాడు. ఇలా ఒక హాలీవుడ్ డైరెక్టర్ మన తెలుగు సినిమా గురించి వర్ణించడం మనకెంతో గర్వకారణం.

# క్రీడలు

భారత్, ఆస్ట్రేలియా రెండో టెస్ట్ మ్యాచ్ ఫిబ్రవరి 17 నుంచి జరగనుంది.




## ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ జూన్‌లో..

ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ తేదీలు ఖరారయ్యాయి. ఈ ఏడాది జూన్ 7 నుంచి 11 వరకు ఓవల్ వేదికగా డబ్ల్యూటీసీ ఫైనల్ నిర్వహించనున్నట్లు ఐసీసీ బుధవారం తెలిపింది. వంద టెస్టులకు ఆతిథ్యమిచ్చిన చారిత్రక ఓవల్ మైదానంలో మెగా మ్యాచ్ జరుగనుండగా.. జూన్ 12ను 'రిజర్వ్ డే'గా ప్రకటించారు. 2021లో తొలిసారి జరిగిన డబ్ల్యూటీసీ ఫైనల్లో టీమిండియాపై న్యూజిలాండ్ విజయం సాధించిన విషయం తెలిసిందే.

### నేటి మ్యాచ్‌లు

ఇండియా ఉమెన్ x పాకిస్థాన్ ఉమెన్
(సా.6.30 నుంచి)

# అక్షర్ పటేల్ 84.. ఇండియా 400 ఆలౌట్



ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో ఇండియా 400 పరుగులకు ఆలౌటైంది. దీంతో భారత్‌కు తొలి ఇన్నింగ్స్‌లో 223 పరుగుల ఆధిక్యం లభించింది. అక్షర్ పటేల్ 84 రన్స్ చేసి ఔటయ్యాడు. తొమ్మిదో వికెట్‌కు షమీ, అక్షర్ మధ్య 58 పరుగుల భాగస్వామ్యం ఏర్పడింది. షమీ 37 రన్స్ చేశాడు. మూడవ రోజు తొలి సెషన్ భోజన విరామ సమయానికి ఇండియా ఆలౌటైంది. ఇక ఆసీస్ బౌలర్లలో స్పిన్నర్ మర్ఫి మెరిశాడు. అతను ఈ ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్లు తీసుకున్నాడు. అరంగేట్రం మ్యాచ్‌లోనే అతను సత్తా చాటాడు. 47ఓవర్లు వేసిన మర్ఫి.. 124 రన్స్ ఇచ్చి ఏడు వికెట్లు తీసుకున్నాడు. రెండు వికెట్లు లియాన్‌కు దక్కగా.. కమ్మిన్స్ తన ఖాతాలో ఓ వికెట్ వేసుకున్నాడు. నాగపూర్ పిచ్ స్పిన్నర్లకు అనుకూలిస్తోంది. అయితే భారీగా టర్న్ తీసుకుంటున్న ఆ పిచ్‌పై ఇక అశ్విన్, జడేజా, అక్షర్‌లు ఏం చేస్తారో చూడాల్సిందే. ఇండియాకు ఆధిక్యం భారీగా ఉన్న నేపథ్యంలో.. మ్యాచ్ ఆసక్తికరంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

చైతన్యరథం

# టిడిపితోనే సామాజిక న్యాయం



**ఒక్క నెలకు రూ.6325ల కరెంట్ బిల్లు వచ్చింది**

**-భాస్కర్, రామకృష్ణాపురం, ఎస్. ఆర్. పురం మండలం**

మా ఇంట్లో ఒక ఫ్యాన్, టీవీ, ఫ్రిజ్, రెండు లైట్లు ఉన్నాయి. వీటికి గతంలో రూ.450 నుండి రూ.550 వరకు వచ్చేది. ఈనెల రూ.6325లు వచ్చింది. కట్టను చేతకాకుంటే కనెక్షన్ తీసేశారు. రూ.2కడితే కనెక్షన్ ఇచ్చారు. మిగతా బిల్లు కట్టకపోతే కనెక్షన్ తీసేస్తామని అన్నారు. నాకు రెండు కిడ్నీలు బాగాలేవు. మాలాంటి పేదలపై ఇంతటి భారాలు మోపితే ఎలా?

**8 మందికి ఇళ్ల బిల్లులు ఆపేశారు**

**-టి. జమున, పిల్లారికుప్పం**



మా గ్రామంలో నాతో పాటు మరో ఏడుగురికి టీడీపీ హయాంలో ఇళ్ళు మంజూరయ్యాయి. మొదటి బిల్లు టీడీపీ ప్రభుత్వంలో ఇచ్చారు. ఎన్నికలయ్యాక ఇక మిగతా బిల్లులు రాలేదు. అడిగితే చంద్రబాబు ప్రభుత్వాన్ని అడగండి అన్నారు. పేదలకు ఇచ్చే ఇళ్ల వద్ద కూడా రాజకీయాలు చేస్తున్నారు.

**ఇంటి బిల్లులు అడిగితే ఒకరిపై ఒకరు చెప్పుకుంటున్నారు**

**-శంకరయ్య, మూలూరు**

టీడీపీ హయాంలో ఇళ్ళు వచ్చింది. ప్రభుత్వం మారాక



కూడా బిల్లు ఇస్తారని సొంత డబ్బులతో ఇళ్ళు నిర్మించుకున్నాము. కానీ రూపాయి కూడా ఇవలేదు. మండల కార్యాలయంలో అడిగితే సచివాలయంలో అడగండని ఒకరిపై ఒకరు చెప్పుకుంటున్నారు. మాకు ఎవరితో కయ్యాలు కూడా లేవు. కానీ బిల్లులు ఆపారు.

**నా కొడుకు హెూంగార్డు అని నా పెన్షన్ తీసేశారు**

**- సుబ్బలక్ష్మి, పి.వి.పురం**

ఆరేళ్ల క్రితం నా భర్త చనిపోయాడు. నాకు వితంతు



పెన్షన్ వచ్చేది. నా కొడుకు హెూంగార్డుగా పని చేస్తున్నాడని పెన్షన్ తీసేశారు. నాకు ముగ్గురు పిల్లలు. ఇంకా ఇద్దరికి పెళ్లిళ్లు చేయాలి. నా కొడుకు తెచ్చే జీతం మీద కుటుంబం మొత్తం బతకదు కదా. మా పేరు మీద సెంటు భూమి కూడా లేదు.

**జాబులేక నా ఇద్దరు కొడుకులు టిఫిన్ కొట్లో పనిన్నారు**

**- ఇ.మోహన, కత్తెరపల్లి గ్రామం, కార్వేటినగరం మండలం**

పంట నష్టాలు విపరీతంగా రావడంతో నా భర్త సోమేశ్వరరెడ్డి గతేదాడి అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబ పోషణ కోసం చిన్న టిఫిన్ కొట్టు



పెట్టుకున్నా. నాకు ఇద్దరు పిల్లలు. పెద్దబ్బాయి ఎమ్.సీ.ఏ, చిన్నబ్బాయి డిప్లొమా చదివారు. ఇద్దరికీ ఉద్యోగాలు లేక నాతోపాటే టిఫిన్ కొట్లో పని చేస్తున్నారు. చంద్రబాబు వస్తేనే ఉద్యోగాలు వస్తాయి.. జగన్ కు పరిపాలన తెలియదు.

## బెంగుళూరు వ్యాపారులతో లోకేష్ భేటీ

ఎస్ ఆర్ పురం హనుమాన్ టెంపుల్ విడిది కేంద్రంలో బెంగుళూరులో స్థిరపడిన జిడి నెల్లూరు వ్యాపారులతో యువనేత నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ



సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ సైకో పోయి, సైకిల్ వచ్చిన వెంటనే రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు రాబోతున్నాయి. పెట్టుబడులు పెట్టడానికి అంతా సిద్దంగా ఉన్నారు. బెదిరింపులు, వేధింపులు లేని సైకిల్ ప్రభుత్వం ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్నారు. ఉన్న వనరుల ఆధారంగా ఏ జిల్లాకు ఏ పరిశ్రమలు అవసరమో మా దగ్గర పక్కా ప్రణాళిక ఉంది. స్థానిక అవసరాలకు తగ్గట్టుగా పరిశ్రమలు తీసుకొచ్చి స్థానిక



యువతకు స్థానికంగా ఉద్యోగాలు కల్పించడమే టార్గెట్ గా పెట్టుకున్నాం. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి వికేంద్రీకరణ చేసి చూపించాం. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు పారిశ్రామికాభివృద్ధిలో ఏపి నంబర్ 1గా ఉంది. జగన్ పాలనలో జే ట్యాక్స్, బెదిరింపుల దెబ్బకి అందరూ ఇతర రాష్ట్రాలకు పారిపోతున్నారు. ఒక్క అమరరాజా వెళ్లిపోవడం వలన దాదాపు 20 వేల మంది రాయలసీమ యువత ఉద్యోగ అవకాశాలు కోల్పోయారు. టిడిపి హయాంలో



రాయలసీమ ను ఎలక్ట్రానిక్స్, ఆటో మొబైల్ హబ్ గా తయారు చేశాం. విశాఖకు ఐటి కంపెనీలు తీసుకొచ్చాం. టిడిపి అధికారంలోకి వచ్చాక అన్ని జిల్లాల్లో మైక్రో క్లస్టర్స్ ఏర్పాటు చేస్తాం. జగన్ దెబ్బకి రాష్ట్రంలో అన్ని రంగాలు కోలుకోలేని విధంగా దెబ్బతిన్నాయి. చిన్న, మధ్య తరగతి పరిశ్రమలను జగన్ నాశనం చేశాడు. అందుకే టిడిపి అధికారంలోకి రాగానే రీబిల్డ్ ఏపి పేరుతో రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తాం. పరిశ్రమలు, వ్యాపారాలు చేసే వారికి టిడిపి పాలనలో ఎటువంటి వేధింపులు లేకుండా అన్ని అనుమతులు లభిస్తాయి. చిన్న, మధ్య తరగతి



పరిశ్రమలకు సమయానికి సబ్సిడీలు అందిస్తాం.

**యాదవ సామాజిక వర్గీయులతో లోకేష్ ముఖాముఖి**

ఎస్ఆర్ పురం హనుమాన్ టెంపుల్ విడిది కేంద్రం వద్ద యాదవ సామాజిక వర్గం ప్రతినిధులతో యువనేత లోకేష్ ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా యాదవులు మాట్లాడుతూ... వైసిపి పాలనలో యాదవులం ఆర్థికంగా చితికి పోయాం. గొర్రెలు, మేకలు కొనడానికి సబ్సిడీలో రుణాలు అందడం లేదు. పశువుల మేతకు ఉపయోగించే భూమిని వైసిపి



నేతలు కబ్జా చేస్తున్నారు. పరిశ్రమల ఏర్పాటు కు ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం ఇవ్వడం లేదు. చదువుకున్న యాదవ యువతకు ఉద్యోగాలు లేవు, స్వయం ఉపాధికి ఎటువంటి ప్రోత్సాహం లేదు. చదువుకుంటున్న బిసి విద్యార్థులకు స్కాలర్ షిప్స్ రావడం లేదు. పేరు మార్చి విద్యా దీవెన అని పెట్టారు కానీ సమయానికి డబ్బులు ఇవ్వడం లేదు. విదేశీ విద్య రద్దు చేసి బీసీలను దెబ్బతీశారు. బీసీ కార్పొరేషన్ ద్వారా ఇచ్చే నిధుల్లో మహిళలకు ప్రత్యేక కేటాయింపులు ఉండాలని విజ్ఞప్తిచేశారు.



చైతన్యరథం

# టిడిపితోనే సామాజిక న్యాయం



**లోకేష్ స్పందన: టిడిపి హయాంలో యాదవులకు పెద్దపీట వేశాం!**

జగన్ రెడ్డిది ఫ్యాక్షన్ మనస్తత్వం...యాదవులు ఆర్థికంగా బలపడితే తన మాట వినరు అనే ఆలోచనతోనే మీకు తీరని అన్యాయం చేశాడు.టిడిపి హయాంలో కార్పొరేషన్ ఏర్పాటు చేశాం. 300 కోట్ల రూపాయిలు మీ సంక్షేమం కోసం ఖర్చు చేశాం. ఆదరణ పథకం కోసం 1000 కోట్లు ఖర్చు చేశాం. మేకలు, గొర్రెలు కొనడానికి టిడిపి ప్రభుత్వం సబ్సిడీతో రుణాలు అందించాం. ప్రతి నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ క్లస్టర్స్ ఏర్పాటు చేసి చిన్న, మధ్య తరగతి పరిశ్రమలు ఏర్పాటు చేసి బీసీలను



పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతాం. టిడిపి హయాంలో ఆర్థిక శాఖ మంత్రిగా యనమల రామృష్ణుడు, టిటిడి చైర్మన్ గా పుట్టా సుధాకర్ యాదవ్ కు, తుడా చైర్మన్ గా నరసింహ యాదవ్ కు, ఏపిఐఐసి చైర్మన్ గా కృష్ణయ్య యాదవ్ కు పదవులిచ్చాం. ఇప్పుడు జగన్ చుట్టూ ఎవరు ఉన్నారు? ప్రధాన పదవుల్లో అంతా జగన్ రెడ్డి సొంత సామాజిక వర్గం వారే. సామాజిక న్యాయం గురించి చెప్పడం చాలా సులభం కానీ చేసి చూపించడం కష్టం... సామాజిక న్యాయం ఒక్క టిడిపి తోనే సాధ్యం.జగన్ రెడ్డి పాలనలో జరిగింది అంతా సామాజిక అన్యాయమే. ఆంధ్రప్రదేశ్ లో అతి పెద్ద



సమస్య నిరుద్యోగం. నిరుద్యోగులకు వెన్నుపోటు పొడిచాడు జగన్ రెడ్డి. యాదవ సామాజిక వర్గంలో చదువుకున్న యువత చాలా మంది ఉన్నారు. ఉద్యోగాలు లేక ఇబ్బంది పడుతున్న యువత కి టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే స్వయం ఉపాధి కి అవకాశాలు కల్పిస్తాం. విద్యా దీవెన ఒక మోసం... డబ్బులు వెయ్యకపోవడం వలన విద్యార్థులు మానసిక ఆందోళనకి గురి అవుతున్నారు. విదేశీ విద్య పథకం రద్దు చేసి బిసి విద్యార్థులకు తీరని అన్యాయం చేశారు. సాక్షి మీడియాకి సుమారుగా 400 కోట్ల రూపాయిల



ప్రకటనలు ఇచ్చారు. కానీ విదేశీ విద్య పథకం అమలు చెయ్యడానికి జగన్ రెడ్డికి మనస్సు ఒప్పడం లేదు. పాలిచ్చే ఆవుని వద్దనుకొని తన్నే దున్నపోతు తెచ్చుకున్నాం. మరో ఏడాది బరించక తప్పదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మీకు న్యాయం చేస్తాం. యాదవులు ఆరాధ్య దైవంగా భావించే శ్రీ కృష్ణుని ఆలయాల నిర్మాణానికి సహాయం చేస్తాం. యాదవ భవనాల నిర్మాణానికి సహాయం అందిస్తాం. పాడి పరిశ్రమ ని ప్రోత్సహిస్తాం. గడ్డి కటింగ్ మెషీన్లు, పాలు పిండే యంత్రాలు, మేత సబ్సిడీలో అందిస్తాం. మినీ



గోకులంలు ఏర్పాటు చేసి యాదవుల పై ఆర్థిక భారం తగ్గిస్తాం. బీసీలను రాజకీయంగా చంపేశాడు జగన్ రెడ్డి. స్థానిక సంస్థల్లో 10 శాతం రిజర్వేషన్లు కట్ చేసి తీరని అన్యాయం చేశాడని లోకేష్ పేర్కొన్నారు.

**నేను ప్రజలసొమ్ము మేసి జైలుకెళ్ల రాలేదు!**

**మైక్ ను అడ్డుకున్న పోలీసులపై లోకేష్ మండిపాటు**

ప్రజాస్వామ్యబద్ధంగా గాంధేయమార్గంలో పాదయాత్ర చేస్తున్నాను... ప్రజలసొమ్ము తిని నేను జైలుకెళ్లి రాలేదు... నా పాదయాత్రను ఎందుకు అడ్డుకుంటున్నారు? జగన్ పాదయాత్రలని మేము ఏనాడూ అడ్డుకోలేదని టిడిపి



యువనేత నారా లోకేష్ మండిపడ్డారు. పుల్లూరు క్రాస్ లో మైక్ ను పోలీసులు లాక్కోవడంతో అక్కడికి ప్రజల్ని సైలెంట్ గా ఉండమని మైక్ లేకుండానే స్టూల్ పై నిలబడి లోకేష్ మాట్లాడారు. నేను ప్రజలసొమ్ము తిని జైలుకెళ్లలేదు...టెర్రరిస్టు కాదు ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడటానికి ప్రజల్లోకి వచ్చాను...ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి నియోజకవర్గంలో అభివృద్ధి నిల్లు...అవినీతి ఫుల్లు. నా మైక్ లాక్కోవడానికి



వస్తున్న 1000 పోలీసులు మహిళల పై జరుగుతున్న అఘాయిత్యాలు అడ్డుకోవాలి. ప్యాలస్ పిల్లి పనైపోయింది. నన్ను అడ్డుకోవడానికి వెయ్యి మంది పోలీసులు, 6 డీఎస్పీలు ఎందుకు? మహిళలకు రక్షణ కల్పించాల్సిన దిశ డీఎస్పీ కూడా నా వెంట తిరుగుతున్నారు. పోలీసు అధికారి రఘురామి రెడ్డి జైలుకి వెళ్లడం ఖాయం. గతంలో ఐఎఎస్ లను మాత్రమే జైలుకి తీసుకెళ్ళాడు జగన్ ... ఇప్పుడు ఐపిఎస్ లను కూడా జైలుకి తీసుకుపోతాడు. భయం నా బయోడేటా లో లేదు. నాది ధర్మ యుద్ధం... మహిళలు, యువత, రైతులకు జగన్ చేసిన అన్యాయాల పై నా పోరాటం ఆగదు. ఎస్ ఆర్



పురం లో ఒక సామాన్య వ్యక్తి కి 6 వేల కరెంట్ బిల్లు వచ్చింది . కరెంట్ బిల్లు పెంచేది జగనే... బిల్లు ఎక్కువొచ్చిందని సంక్షేమ కార్యక్రమాలు కట్ చేసిది జగనే. కుంటిసాకులతో 6 లక్షలమంది పెన్షన్ కట్ చేసాడు. జగన్ లాంటి పిరికి ముఖ్య మంత్రి దేశం లో ఎవరూ ఉండరు. పోలీసులు రాజారెడ్డి రాజ్యాంగం అమలు చెయ్యడం ఆపి అంబేద్కర్ రాజ్యాంగం అమలు చెయ్యాలి. వైసిపి వాళ్ళకి అమలు కానీ జీఓ 1 ఒక్క లోకేష్ కే ఎందుకు అమలు అవుతుంది. నీ జీఓ 1 మడిచి ఎక్కడ పెట్టుకుంటావో పెట్టుకో జగన్ రెడ్డి అంటూ లోకేష్



నిప్పులు చెరిగారు.

**యువనేతను కలిసిన ఎస్టీ సామాజికవర్గీయులు**

యువగళం పాదయాత్ర సందర్భంగా ఎస్.ఆర్.పురం మండలం మెదవాడ పంచాయతీ ఎస్టీ కాలనీ వాసులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రం సమర్పించారు. తమకు స్థిర నివాసాలు లేవని, వాటిని ఏర్పాటు చేయాలని కోరారు. ఎస్టీ కార్పొరేషన్ నుండి ఎటువంటి లోన్లు అందడం లేదు. ఎస్టీ విద్యార్థులకు ఎటువంటి ఆర్థిక సాయం అందడం లేదు. ప్రకృతి వనరులు తేనె, వగైరా సేకరించేందుకు ప్రభుత్వం అనుమతించడం లేదు. పెళ్లికానుకలు అందడం లేదు.



గతంలో 50ఏళ్లకు పెన్షన్ ఇచ్చారు..నేడు 60ఏళ్లకు ఇస్తున్నారు. టీచర్ ట్రైనింగ్ చేయకున్నా టీచర్ ఉద్యోగాలు ఇచ్చే విధానం నిలిపేశారు.

**లోకేష్ స్పందన:**

ఎస్టీలకు జగన్ ప్రభుత్వం ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను మళ్లించి ద్రోహం చేసింది. ఎస్టీ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేసి ఒక్కరికి కూడా సబ్సిడీలోన్ ఇవ్వలేదు. విదేశీవిద్య పథకాన్ని నిలిపివేసి పేద ఎస్టీ విద్యార్థులకు అన్యాయం చేశారు. పేదరికం లేని సమాజం టీడీపీ లక్ష్యం. అధికారంలోకి వచ్చాక ఎస్టీ కార్పొరేషన్ కు నిధులిచ్చి బలోపేతం చేస్తాం.. ఎస్టీ సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉంది.



ప్రత్యేక కథనం

చైతన్యరథం

https://www.telugudesam.org/

# మంగళగిరి పెద్దకోనేరులో

# భారీగా గుప్తనిధులు?








- ఎమ్మెల్యే ఆర్కే ఆధ్వర్యంలో గుట్టుగా రాత్రివేళ తవ్వకాలు
- పురావస్తు, దేవాదాయశాఖల ప్రమేయం లేకుండా సొంతంగా అన్వేషణ
- అభివృద్ధి పనుల పేరుతో పెదకోనేరుని తొలిచేస్తున్న ఆర్కే గ్యాంగ్
- నిధులు దొరకడంతో మరింత లోతుగా తవ్వకాలు
- పరిసరాల ఇళ్ల బోర్లు, బావుల్లో నీరు అడుగంటినా లెక్కచేయని ఎమ్మెల్యే
- గుప్తనిధుల కోసం తవ్వకాల కాకపోతే సీసీ కెమెరాలు ఎందుకు పెట్టలేదు
- ఇతరులు ఎవరూ రావొద్దని హెచ్చరిక బోర్డులు ఎందుకు పెట్టారు
- వంద అడుగుల లోతులో తవ్వితే ఆంజనేయ విగ్రహం, శివలింగాలు బయటపడ్డాయి
- బంగారుగుడి, గుప్తనిధులు, లంకెబిందెలు కోసం అట్టడుగు వరకూ తవ్వకాలు
- పెద్దకోనేరు(కళ్యాణ పుష్కరిణి)లో గుప్తనిధుల తవ్వకాలపై మంగళగిరి ప్రజల అనుమానాలు



ఐదు శతాబ్దాలు అంటే సుమారు ఐదొందల ఏళ్ల క్రితం శ్రీకృష్ణ దేవరాయలు వంశీకులు నిర్మించిన మంగళగిరి పెద కోనేరు అనగా కళ్యాణ పుష్కరిణిలో గుప్తనిధులు కోసం తవ్వకాలు సాగుతున్నాయని ప్రజలకు అనుమానాలు బలపడుతున్నాయి. దేవాదాయశాఖ ఆధ్వర్యంలో 1 కోటి యాభై లక్షలతో పెదకోనేరు పునరుద్ధరణ పనులు చేపట్టామని ఎమ్మెల్యే ఆళ్ల రామ కృష్ణారెడ్డి ఘనంగా ప్రకటించారు. ఈ కోనేరులో ఇప్పటివరకూ 100 అడుగుల లోతు వరకూ శుభ్రం చేశామని, మరో 25 అడుగుల లోతు శుభ్రం చేస్తామని చెబుతున్నారు. పెద్ద కోనేరు నుంచి రెండు శివలింగాలు బయటపడగా, వాటికి పూజలు చేసి అదేదో తమ గొప్పగా ప్రచారం చేసుకుంటున్న ఎమ్మెల్యే ఆర్కే అసలు వ్యూహం గుప్తనిధుల కోసమేనని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ శివలింగాల తోపాటు గుప్తనిధులు, లంకెబిందెలు దొరికాయని అవి ఎమ్మెల్యే చేజిక్కించుకున్నారని మంగళగిరిలో పుకార్లు షికార్లు చేస్తున్నాయి. మరింత లోతు తవ్వితే మరిన్ని నిధులు బయటపడొచ్చనే ఎమ్మెల్యే అత్యాశతో ఇంకా లోతుగా నీరు తోడేస్తూ, తవ్వకాలు సాగిస్తున్నారు. దీంతో కోనేరు పరిసర నివాస ప్రాంతాల్లో బోర్లు, బావులలో నీరు అడుగంటి పోయాయని స్థానికులు



ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి పనుల పేరిట ఎమ్మెల్యే ఆర్కే కనుసన్నల్లో గుట్టుగా రాత్రివేళ తవ్వకాలు సాగుతుండడంతో అనుమానాలు నిజమేనని బలపడుతున్నాయి. వందల ఏళ్ల చరిత్ర కలిగిన మంగళగిరి పెద్ద కోనేరు పురావస్తుశాఖ పరిధిలోకి వస్తుంది. అయితే ఈ తవ్వకాలు పురావస్తుశాఖ అనుమతి తీసుకోకుండా, వారి పర్యవేక్షణ లేకుండా రాత్రివేళ గుట్టుగా చేస్తుండడంతో ఇది కోనేరు అభివృద్ధి పనులు కాదని, నిధుల కోసం అన్వేషణ అని తేలుతోంది. కోనేరు పునరుద్ధరణకి నిధులు ఇచ్చిన దేవాదాయశాఖ ఇక్కడ ఏం జరుగుతోందో ఎందుకు పట్టించుకోవడంలేదనేది మరో జవాబు దొరకని ప్రశ్న. అక్కడ ఏం తవ్వకాలు జరుగుతున్నాయో, ఏంటో పరిశీలించని దేవాదాయశాఖ కార్యనిర్వహణాధికారి పేరుతో -కళ్యాణపుష్కరిణి (పెద్ద కోనేరు) మరమ్మత్తులు జరుగుచున్నవి. కావున పరిసర ప్రాంతములకు రావద్దని హెచ్చరించడమైనది. హెచ్చరిక బోర్డులు పెట్టడం మంగళగిరివాసుల్లో ఆందోళన నెలకొంది.కోనేరులో రాత్రివేళ గుప్తనిధులు తవ్వకాలు జరపకపోతే ఇతరులు ఎవరూ రావొద్దని ఈ హెచ్చరిక బోర్డులు ఎందుకు పెట్టారని ప్రశ్నిస్తున్నారు.

## బంగారు గుడి, నిధుల కోసమేనా ఈ తవ్వకాలు?

సుమారు 464 సంవత్సరాల క్రితం శ్రీకృష్ణదేవరాయల వంశీకులు తిమ్మ రాజయ్య పెద్ద కోనేరును 1558లో తవ్వించారని చరిత్ర చెబుతోంది. 1832లో ఏర్పడిన తీవ్రమైన కరవుతో కోనేరు ఎండిపోయి అడుగంటింది. అప్పుడు 9,840 తుపాకులు బయట పడ్డాయని, కోనేటి అడుగున బంగారు గుడి ఉందని ప్రజలు కథలు చెప్పుకుంటారని 1883లో గార్డన్ మెకెంజీ కృష్ణా జిల్లా మాన్యువల్‌లో రాసినట్లుగా చెబుతుంటారు. 19వ శతాబ్దిలో మారెళ్ళ శీనయ్యదాసు ఈ కోనేటిలో ఆంజనేయ స్వామి గుడిని నిర్మించి స్వామి పేరున రెండెకరాల స్థలాన్ని దానమిచ్చారని అంటున్నారు. ఏదైతే బంగారు గుడి ఉండేదని ప్రజలు అనుకుంటున్నారో దాని కోసమే ఎమ్మెల్యే ఆర్కే అభివృద్ధి పేరుతో ఈ తవ్వకాలు సాగిస్తున్నారని మంగళగిరిలో ప్రచారం సాగుతోంది. పెదకోనేరులో ఇటీవల ఆంజనేయుడు విగ్రహం, నేడు శివలింగాలు బయపటడ్డాయి. మరింత లోతుకి తవ్వితే బంగారు గుడి కూడా బయటపడొచ్చని, దాని చుట్టూ నిధులు, లంకెబిందెలు పట్టుబడొచ్చని ఆర్కే చాలా రహస్యంగా, రాత్రి వేళ తవ్విస్తున్నారని ఆరోపణలున్నాయి.



## సీసీ కెమెరాల పర్యవేక్షణ ఎందుకు లేదు?

### రాత్రివేళ ఎమ్మెల్యే ఆర్కే పరిశీలన మర్మమేంటో?

పురావస్తు ప్రదేశాలలో తవ్వకాలు జరిపేటప్పుడు సీసీ కెమెరాల పర్యవేక్షణలో, నిపుణుల సూచనలతో తవ్వుతారు. కానీ పెద్ద కోనేరు తవ్వకాలు రాత్రివేళ, సీసీ కెమెరాలు లేకుండా, చుట్టూ ఇళ్లలో బావులు ఎండిపోతున్నాయన్నా తవ్వుతుండడంతో గుప్తనిధుల అన్వేషణ కోసమేనని ప్రచారం సాగుతోంది. ఈ అభివృద్ధి పనుల పరిశీలనకు మంగళగిరి ఎమ్మెల్యే ఎప్పుడు వెళ్లినా చీకటి పడిన తరువాతనే వెళ్లడం మరో మిస్టరీ.



Chaitanyaratham Multimedia Digital Edition uploaded by Gurajala Malyadri on behalf of TELUGU DESAM PARTY. Phone: 9848032773